

కబళిస్తున్న సంద్రం

- కొత్తపల్లి మండలం ఉప్పాడలో కోతకు గురవుతున్న తీరం
- కెరటాల ధాటికి కూలిన అంగన్‌వాడీ భవనం
- తీరంలో ధ్వంసమవుతున్న మత్స్యకారుల ఇళ్లు

6

వాయు'గండం'



కొత్తపల్లి మండలం సూరాడపేటలో కెరటాల ఉధృతికి కూలిన అంగన్‌వాడీ భవనం

- వాయుగుండంగా బలపడిన తీవ్ర అల్పపీడనం
- కాకినాడ పోర్టులో మూడో ప్రమాద హెచ్చరిక జారీ
- సముద్రంలో 8 షిప్‌ల్లో బియ్యం లోడింగ్ నిలిపివేత
- నేడు జిల్లాకు భారీ వర్ష సూచన

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. దీంతో జిల్లాలో శనివారం అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. కాగా తీవ్ర అల్పపీడనంతో జిల్లావ్యాప్తంగా శుక్రవారం పలుచోట్ల చిరుజల్లులు పడ్డాయి. పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో చలివాతావరణం కొనసాగింది. అత్యల్పంగా కోటనందూరు మండలంలో 22 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సముద్రం అల్లకల్లోలంగా మారింది. మునుపటికంటే మరింత ముందుకు వచ్చేసింది. ఉప్పాడ, కోనపాపేటలో భయంకరంగా మారింది. ఉప్పాడ వద్ద అయితే రాకాసి అలలు బీచ్ రోడ్డు వద్ద వేసినరాళ్లను తాకి నీరు ఎగసి పడింది. కాకినాడపోర్టులో మూడో నెంబరు ప్రమాద హెచ్చరిక ఎగురవేశారు. పైగా సముద్రంలో గాలుల తీవ్రత అధికంగా ఉండడం, అలలు ఎగసిపడుతుండడంతో విదేశాలకు బియ్యం ఎగుమతులను నిలిపివేశారు. ప్రస్తుతం 8నౌకల్లో బియ్యం లోడింగ్ నిలిచిపోయింది. కాగా స్టెల్లా షిప్‌లో బియ్యంఅన్‌లోడింగ్‌కు ఇబ్బందులు తలెత్తాయి. భారీ గాలులు, అలల ఉధృతి వల్ల నౌకలోంచి బియ్యం బస్తాలు కిందకు దించడం సాధ్యం కాలేదు.



పిఠాపురం బైపాస్‌రోడ్డులో పంటపొలాలు మీదుగా ఆకాశం అలముకున్న మేఘాలు

చలిగాలులతో ఉక్కిరిబిక్కిరి

- 26 డిగ్రీలకు పడిపోయిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు.. పగటిపూట చలి తీవ్రతకు గజగజ
- రోజంతా ఇదే పరిస్థితి.. కనిపించని సూర్యుడు.. అడపాదడపా వర్షం

పిఠాపురం/గొల్లప్రోలు, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో వాతావరణం పూర్తిగా మారిపోయింది. చలిగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 26 డిగ్రీలకు పడిపోయాయి. రోజంతా ఇదే పరిస్థితి నెలకొనడంతో రహదారులపై జనసంచారం తగ్గింది. అడపాదడపా వర్షపు చినుకులు పడినా సూర్యుడు మాత్రం కానరావడంలేదు.

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారేక్రమంలో పగటిపూట ఉష్ణోగ్రతలుగణనీయంగా పడిపోయాయి. రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమై ఉండగా గురువారం అదే పరిస్థితి కనిపించింది. సాధారణంగా శీతాకాలంలో పగటిపూట గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30-34డిగ్రీల మధ్య ఉంటాయి. ఆకాశంలో మేఘాలు అలముకుని ఉండడం, ఈదురుగాలులు వీస్తుండడంతో పగటిపూట గరిష్ఠ ఉష్ణోగ్రత 26 డిగ్రీలకు పడిపోయింది. కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలుతో సహా జిల్లాఅంతా ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకూ 24 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా తర్వాత 26 డిగ్రీలకు చేరుకుంది. సాయంత్రం 5గంటలకు 24 డిగ్రీలకు తగ్గింది.

స్వల్ప వర్షం

జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం తెల్లవారుజామున రెండుగంటలపాటు స్వల్పంగా వర్షం కురిసింది. తదనంతరంగా ఆకాశం మేఘావృతమై ఉంది. మధ్యలో చిరుజల్లులు పడ్డాయి. గాలులు వీస్తూ ఉండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. పగటిపూట స్వెట్లర్లు, కేప్‌లు, ఇతర రక్షణ దుస్తులతో రోడ్డుపైకి వచ్చారు. కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు, వ్యాపారస్తులు మినహా మిగిలిన వారు రోడ్లపై అంతగా కనబడలేదు. జనసంచారం తక్కువగా ఉంది.

భారీ వర్షాల హెచ్చరికలు

జిల్లాలో ఒకటిరెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు, మిగిలినచోట్ల మోస్తరుగా వర్షం పడుతుందని వాతావరణశాఖ సమాచారం ఇచ్చింది. మబ్బులు వీడకపోవడంతో మాసూళ్లు పూర్తి చేసుకున్న రైతులు ధాన్యం రాశులను ఆరబెట్టేందుకు సాహసించలేదు. కళ్లాల్లో బరకాలు, టార్పాలిన్లు కప్పి ఉంచేశారు. అక్కడక్కడా ధాన్యాన్ని బస్తాల్లోకిపట్టి మిల్లులకు తరలించడం కనిపించింది. వ్యవసాయ పనులు చేపట్టవద్దన్న వ్యవసాయాధికారుల సూచనలతో దాళ్వా సాగు నిమిత్తం వరినారుమడులు వేద్దామని భావించిన రైతులు మరో రెండు రోజులు వేచి చూడాలని భావిస్తున్నారు. విత్తనాలు వేసిన వెంటనే భారీ వర్షం పడితే నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు.

'ఏలేరు' టీడీపీకే

- 'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్
- ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పేరుపై స్పష్టత
- కిర్లంపూడి మండలం ముక్కోలు డీసీ చైర్మన్‌కే కుర్చీ
- రేషన్ బియ్యం స్మగ్లింగ్‌లో ఇరుక్కున్న నేతకు నో ఛాన్స్
- జనసేనకు వైస్ చైర్మన్ పదవి: సీఎంను కలిసిన ఎమ్మెల్యేలు

కాకినాడ, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఏలేరు ప్రాజెక్టు చైర్మన్ కుర్చీపై ఎట్టకేలకు పీఠముడి వీడింది. ఈ పదవి టీడీపీకే ఖరారైంది. జనసేనకు వైస్‌చైర్మన్ పదవి ఇచ్చేలా అంగీకారం కుదిరింది. దీంతో నేడు జరగనున్న ప్రాజెక్టు చైర్మన్ ఎన్నిక లాంఛనం కానుంది. చైర్మన్ కుర్చీ కోసం గొల్లప్రోలుకు చెందిన జనసేన డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఆదివిష్ణు అలియాస్ నానిబాబు తెగ ప్రయత్నం చేశారు. ఆయనపై మూడు పోలీస్‌స్టేషన్లలో రేషన్ బియ్యం స్మగ్లింగ్ కేసులు నమోదయ్యాయి. ఈ విషయం దాచి జనసేన అధినేత పవన్‌ను బురిడీ కొట్టించారు. టీడీపీ ఎమ్మెల్యేలు సైతం ఆధారాలతో ఆయనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కు వివరాలు అందించారు. అయినా సదరు నేత ఎలాగైనా చైర్మన్ కుర్చీ కోసం పావులు కదిపారు. దీనిపై కుర్చీపై కాక అంటూ ఆంధ్రజ్యోతిలో శుక్రవారం కథనం వెలువడింది. దీనిపై జిల్లా ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబుకు ఈ విషయం మరోసారి వివరించారు. శనివారమే ఎన్నిక కావడంతో నిర్ణయం తెలపాలని కోరారు. ఈ నేపథ్యంలో ఇరు పార్టీల్లో కీలక నేతల మధ్య జరిగిన చర్చల అనంతరం వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. చైర్మన్ పదవి టీడీపీకే వచ్చేలా నేతలకు శుక్రవారం రాత్రి ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కిర్లంపూడి మండలం ముక్కోళ్లకు చెందిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బస్వా వీర వెంకట నాగేంద్ర(వీరబాబు)ను ఏలేరు ప్రాజెక్టు చైర్మన్‌గా మిగిలిన డిస్ట్రిబ్యూటరీ కమిటీల చైర్మన్‌లు ప్రతిపాదించారు.

రబీసాగుకు.. సమాయత్తం



సామర్లకోట మండలంలో వరినాట్లు వేస్తున్న వ్యవసాయ కూలీలు.. వరి నారుమడి



- గోదావరి, ఏలేరుల్లో పుష్కలంగా సాగునీరు లభ్యత
- బొండాల రకంపైనే రైతుల మక్కువ
- జిల్లాలో 1.80లక్షల ఎకరాల్లో రబీ వరిసాగు లక్ష్యం
- 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి లక్ష్యం

సామర్లకోట, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రబీ వరిసాగు పనుల్లో రైతులు సమాయత్తం అయ్యారు. ఇప్పటికే జిల్లాలోని పలు మండలాల్లో ఖరీఫ్ వరిసాగు పనులు పూర్తిచేసే అంకంలో ఉండగా మరికొన్ని మండలాల్లో జోరుగా కోతలు, మాసూళ్లు వంటి వ్యవసాయ పనుల్లో ముమ్మరంగా సాగుతున్నాయి. పదిరోజులుగా వాతావరణ పరిస్థితులు వ్యవసాయ పనులకు అంతగా అనుకూలంగా లేకపోవడంవల్ల చివరిదశ పూర్తి కావడంలో కొంతమేర జాప్యమైంది. అయినా రైతులు పంట కోతలు, మాసూళ్ల పనులను ముమ్మరం చేశారు. ఖరీఫ్ వరిసాగు కొంతమేర ఆశాజనకంగా ఉన్నా రబీలో దిగుబడులు అధికంగా ఉండగలవనే ఆశలతోనే అధిక రైతులు రబీ వరిసాగుపైనే ఆశలు పెంచుకున్నారు. ఖరీఫ్ సాగులో పంట దిగుబడుల కంటే రబీ సాగులో అదనంగా పది బస్తాల మేర దిగుబడులు కాగలవనే ధీమా అందరి రైతుల్లో ఉంది. ఇప్పటికే సామర్లకోట, కాజులూరు తదితర మండలాల్లో పదివేల ఎకరాల్లో వరినాట్లు ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా వ్యవసాయాధికారి ఎన్.విజయకుమార్ శుక్రవారం ఆంధ్రజ్యోతికి తెలిపారు. రైతులు అధికంగా బొండాల రకం విత్తనాలను ఈ రబీలో సాగు చేస్తున్నట్లు క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయాధికారుల నివేదికల ద్వారా స్పష్టం అయినట్లు చెప్పారు.

జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా 1.80లక్షల ఎకరాల్లో వరిసాగు చేయాలనే లక్ష్యంతో వ్యవసాయశాఖ క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందించామన్నారు. రబీ సీజన్‌లో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తులు కాగలవని అంచనాలతో రైతులకు సాగులో అవసరమైన అన్ని సదుపాయాలు, వ్యవసాయ నిపుణుల సలహాలు, సూచనలు కల్పిస్తామన్నారు. గోదావరి ఎగువ ప్రాంతాల్లో నీటి నిల్వలు రబీ సాగుకు పుష్కలంగా అందే రీతిలో ఉన్నట్లు ఇరిగేషన్ అధికారుల నివేదికల ద్వారా వెల్లడైందన్నారు. ఏలేరు ప్రాజెక్ట్‌లో సైతం నీటి నిల్వలు అధికంగానే ఉన్నందున ఏలేరు పరీవాహక మండలాల్లో సైతం రబీ వరిసాగుకు నీటికొరత ఎంతమాత్రం ఉండబోదన్నారు. బొండాల రకం ధాన్యానికి కేరళ మార్కెట్‌లో సైతం గిరాకీ ఉన్నందున రైతులు రబీ సాగు విషయంలో ఆ విత్తనాలను అధికంగా సాగు చేస్తున్నట్లు క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల నివేదికల ద్వారా వెల్లడైందని జిల్లా వ్యవసాయాధికారి విజయకుమార్ తెలిపారు.

నేటి నుంచి హెల్మెట్ ధారణ తప్పనిసరి: ఎస్పీ

కాకినాడక్రైం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): విలువైన ప్రాణాలను కాపాడేది హెల్మెట్ ధారణ అని.. దాని విలువ లెక్కలేనిదని, శనివారం నుంచి ద్విచక్ర వాహనదారులు అందరికీ హెల్మెట్ ధారణ తప్పనిసరని జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చాలాకాలంగా జిల్లావ్యాప్తంగా మోటారు సైకిళ్లు నడిపేవారికి, విద్యార్థులకు హెల్మెట్ ధరించడంపై అవగాహనా సదస్సులు నిర్వహించామన్నారు. హెల్మెట్ లేకుండా మోటారుసైకిల్ నడిపేవారిపై శనివారం నుంచి జిల్లావ్యాప్తంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారిలో హెల్మెట్ ధరించకపోవడం వల్లే తలకు గాయాలై చనిపోతున్నారన్నారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా హైకోర్టు ఉత్తర్వుల మేరకు శనివారంనుంచి ప్రతిఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని ఎస్పీ స్పష్టం చేశారు.

నేడు కాకినాడలో జడ్పీ సర్వసభ్య సమావేశం

- జడ్పీటీసీలకు కాస్త ఊరట
- 11 నెలల గౌరవ వేతనం మంజూరు
- ఆర్థిక సంఘ నిధులు విడుదల

6

మార్కెట్ విలువలు రివిజన్ ప్రదర్శన



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్

- 24 వరకు అభ్యంతరాల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్(కాకినాడ), డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మార్కెట్ ధరల విలువల పెంపుపై శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, జేసీ రాహుల్‌మీనా, రిజిస్ట్రేషన్, స్టాంపులు, రెవెన్యూ, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ మార్కెట్ విలువలు రివిజన్-2024 ప్రతిపాదనలను ప్రజల నిమిత్తం శుక్రవారం నుంచి రిజిస్టర్ ఆఫీసు నోటీసు బోర్డు, వెబ్‌సైట్‌లో ప్రదర్శించారన్నారు. ఈ ప్రతిపాదనలపై శుక్రవారం నుంచి 24 వరకు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. రివిజన్ చేసిన మార్కెట్ ధరలకు ఈ నెల 27న తుది ఆమోదం తెలుపుతారన్నారు. ఆమోదం పొందిన తుది మార్కెట్ ధరల విలువలను 2025, జనవరి 1 నుంచి అందుబాటులోకి వస్తాయన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో లక్ష్మణరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు మల్లిబాబు, శ్రీరమణి, కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, రిజిస్ట్రేషన్ స్టాంప్స్‌శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శివరాం పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరి మృతి

- మరొకరి పరిస్థితి విషమం
- తొండంగి మండల బెండపూడివద్ద హైవేపై ఘటన

7

పంటకు బీమా.. రైతుకు ధీమా

- నెలాఖరు వరకే గడువు

7

ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపుపై అవగాహన పెంచుకోవాలి

- జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ముగింపులో కలెక్టర్ షాన్‌మోహన్



ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యుత్‌శాఖ ఉద్యోగులు



జెండాఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్

కలెక్టరేట్(కాకినాడ), డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఇంధనం వనరులు భవిష్యత్ తరాలకు అందించే లక్ష్యంతో ప్రతిఒక్కరూ ఇంధన పొదుపుపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సూచించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ముగింపు కార్యక్రమాల సందర్భంగా కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఇంధన పొదుపు అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను కలెక్టర్ విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమాలను జిల్లాలో ఏడురోజులుగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఇంధన పొదుపుపై వివిధఅవగాహన కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించామన్నారు. గృహోపకారణాల్లో నిత్యం మనం వినియోగించే విద్యుత్తు పరికరాలు స్టార్ రేటింగ్ ఉన్నవే మాత్రమే వినియోగించాలన్నారు. గృహాలోని ఏసీ, రిఫ్రిజరేటర్లు, ఇతర విద్యుత్తు పరికరాలు తక్కువ కరెంటు వినియోగంపై దృష్టి పెట్టాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ప్రతి ఇల్లు, ప్రతి ప్రభుత్వ కార్యాలయంపై సోలార్ ప్యానల్ ఉండేలా ప్ర జలకు అవగాహన కల్పించామన్నారు. సోలార్ ప్యానల్ ఏర్పాటు ద్వారా సంవత్సరానికి రూ.8వేలు ఆదా చేసుకోవచ్చన్నారు. జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రసాద్, కాకినాడ, పెద్దాపురం, జగ్గంపేట ఈఈలు ఉదయ్‌భాస్కర్, ప్రభాకర్, వీరభద్రరావు పాల్గొన్నారు.

30 గంటలు.. నరకయాతన!

- యాంత్రిక లోపంతో నిలిచిపోయిన రెండు బోట్లు
- వీటిలో ఒకటి కాకినాడ ప్రాంతానిదిగా గుర్తింపు
- చేపల వేటకు వెళ్లి సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు
- కోనసీమ జిల్లా అల్లవరం పరిధిలో ఘటన

7

నగల షాపులో చోరీకి యత్నం

- ఇద్దరు నిందితుల్లో ఒకరు సచివాలయ ఉద్యోగి
- బాధితుల కేకలు..పట్టుకున్న స్థానికులు
- దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత
- అన్నవరంలో ఘటన

7

హోరాహోరీగా..

- పిఠాపురంలో ముగిసిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు
- ఓవరాల్ చాంపియన్‌షిప్‌గా విశాఖ జిల్లా
- రెండో స్థానంలో నిలిచిన శ్రీకాకుళం జిల్లా
- జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు పదిమంది ఎంపిక

7

విద్యార్థినులకు కలెక్టర్ అభినందన

- జాతీయస్థాయి సైన్స్ ఫెస్టివల్‌లో ప్రథమస్థానం సాధించిన గొడారిగుంట విద్యార్థినులు

కాకినాడ సిటీ, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో ప్రథమస్థానం కైవసం చేసుకున్న గొడారిగుంట హైస్కూల్ విద్యార్థినులను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అభినందించారు. జాతీయస్థాయిలో ప్రథమస్థానం సాధించిన సందర్భంగా పాఠశాల సైన్స్ టీచర్ కేఆర్ఎస్ చంద్రారెడ్డి, విద్యార్థులు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ప్రాజెక్టు టీమ్ లీడర్ గేదెల బిందు, ఆరెళ్ల దీపిక, ఆనాల ప్రవల్లికతోపాటు ఇన్‌స్పైర్ నేషనల్ ఢిల్లీకి ఎంపికైన గుత్తుల అనుష్కలను, మెంటార్ చంద్రారెడ్డిని కలెక్టర్ అభినందించారు. అనంతరం సైన్స్ టీచర్ మాట్లాడుతూ ఈ పోటీకి ఎంపికైన 7వేల ప్రాజెక్టులను పరిశీలించి 117 ప్రాజెక్టులను జాతీయస్థాయికి ఎంపిక చేశారన్నారు. వీటిలో ప్లస్-2 కేటగిరీలో కాకినాడ గొడారిగుంట మదర్‌థెరిస్సా మున్సిపల్ హైస్కూల్ ప్రథమ స్థానం కైవసం చేసుకుని నగదు బహుమతిగా రూ.30వేలు గెలుచుకున్నారన్నారు. ఎంపికైన ప్రాజెక్టులను మినిస్ట్రీ ఆఫ్ ఇండియా గవర్నమెంట్‌కు పంపుతారని, వీటిపై మరింత పరిశోధన జరుగుతుందని తెలిపారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వై.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 11సార్లు, జాతీయస్థాయిలో 3సార్లు సైన్స్ పోటీల్లో విజేతలుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో లెక్కల టీచర్ సీహెచ్‌వీ రమణ పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌ను కలిసి సర్టిఫికెట్లు, మెమొంటోలు చూపుతున్న విద్యార్థినులు

బొమ్మలతో పాఠం
ఆయన ప్రత్యేకత



బొమ్మలతో చేస్తున్న విద్యాబోధనను ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థులు

బొమ్మలతో ఆయన పాఠం చెప్పారంటే మదిలో పదిలమవుతుంది. విద్యార్థులకు సూటిగా, సులువుగా అర్థమయ్యే రీతిలో చేసే విద్యాబోధన వారిని ఆకట్టుకుంటోంది. పప్పెట్స్‌ను తయారు చేసి బోధనలో వినియోగిస్తూ.. అంతరించిపోతున్న తోలుబొమ్మలను తన బోధనలో మిళితం చేస్తున్నారు. వినూత్నంగా పాఠ్యాంశాలను బోధిస్తున్న ఆ మాస్టారి ప్రతిభను ప్రభుత్వం గుర్తించి మన రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించేందుకు ఎంపిక చేసింది. పలు అవార్డులు అందుకున్న ఈ మాస్టారి బోధనా విధానంపై ప్రత్యేక కథనం..

- బోధనలో ఆ మాస్టారి స్టైలే వేరు
- వినూత్న రీతిలో గుర్తుండిపోయేలా పాఠాలు చెప్పడంలో ఆయన దిట్ట
- విద్యార్థులకు సులువుగా, సూటిగా అర్థమయ్యేలా క్లాసులు
- అంతరించిపోతున్న తోలుబొమ్మలతో పాఠ్యాంశాల బోధన
- ఆ మాస్టారు బోధించే తీరు అన్ని పాఠశాలలకు సీడీ రూపంలో..
- చైనాకు చెందిన కార్వింగ్ లీఫ్ ఆర్ట్‌లోను ఆయనకు ప్రవేశం

ఆంధ్రజ్యోతి, పిఠాపురం/గొల్లప్రోలు రూరల్

కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చెందుర్తి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పిల్లి గోవిందరాజులు విద్యార్థులకు విద్యాబోధనలో వినూత్న పద్ధతులు అవలంబిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. పప్పెట్స్(బొమ్మలు) తయారీతోపాటు వాటిని వినియోగించి విద్యార్థులకు విద్యాబోధన చేయడమే గాక ఇందులో ఉభయ తెలుగు రాష్ట్రాలు, పాండిచ్చేరి రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

అడుగు పడిందిలా..

విభిన్నమైన విద్యాబోధనల గురించి అవగాహన పెంచుకుని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధిస్తున్న తరుణంలో 2004లో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌కు సీసీఆర్టీ(సెంట్రల్ కల్చరల్ రిసోర్స్ ట్రెయినింగ్) శిక్షణకు వెళ్లారు. ఆ శిక్షణతో పప్పెట్స్(బొమ్మలు) తయారీపై ఆసక్తి కలిగింది. కాగితాలను ఉపయోగించి రకరకాల పప్పెట్స్ మోడళ్లు తయారు చేశారు. కాగితాలను కట్ చేసి బొమ్మలు తయారు చేసే కిరిగామి, కాగితాలను మడత పెట్టి అందమైన బొమ్మలు తయారు చేసే ఒరిగామి పద్ధతుల్లో పలు రకాల మోడళ్లు రూపొందించారు. పపెట్స్, ఫింగర్ పప్పెట్స్, స్ట్రింగ్ పప్పెట్స్, షాడో పప్పెట్స్, రాడ్ మౌత్ పప్పెట్స్ తయారు చేసి విద్యార్థులకు విద్యాబోధనతోపాటు వారి తల్లిదండ్రులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. కరోనా సమయంలో దూరదర్శన్ ద్వారా పాఠ్యాంశాలు బోధించే సమయంలో పప్పెట్రీ మోడళ్లు ఎలా వినియోగించుకోవాలో వివరించారు.

తోలుబొమ్మలాటను వినియోగించి..

రాష్ట్రంలో ఒకప్పుడు ప్రాచుర్యం పొంది నేడు అంతరించిపోతున్న తోలుబొమ్మలాటను విద్యాబోధనలో వినియోగించుకోవచ్చునని ప్రయోగపూర్వకంగా నిరూపించారు గోవిందరాజులు. విద్యాశాఖ రాష్ట్ర అధికారులు ముందు తోలుబొమ్మలాటతో బోధన ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. దీనిపై, పప్పెట్రీ బోధనపై అధికారులు డాక్యుమెంటరీ ఫిల్మ్ తీసి సీడీలను రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు పంపారు. విద్యాబోధనలో తోలుబొమ్మల పాత్రపై ఈయన సమర్పించిన పత్రం అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితమైంది.



తయారు చేసిన పప్పెట్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్

ఆయన క్లాసంటే ఆసక్తి

గోవిందరాజులు ఎక్కడ పనిచేసినా ఆయన తరగతులపట్ల విద్యార్థుల్లో ఆసక్తి ఉంటుంది. పప్పెట్స్‌తో ఆయన చేసే విద్యాబోధన సులభంగా అర్థం కావడమే ఇందుకు ప్రధాన కారణం. కాగితాలను ఉపయోగించి విద్యార్థులతో రకరకాల బొమ్మలు తయారు చేయించడం, వారి మధ్య పోటీలు నిర్వహించడంతో వారిలో చదువుపై మరింత ఆసక్తి పెంచుతోంది. సైన్స్ వర్కింగ్ మోడళ్లు, నాటకీకరణ రూపంలో పాఠాలు చెబుతుండడంతో సులువుగా అర్థమవుతోందని ఆయన పాఠ్యాంశాలు బోధించే విద్యార్థులు చెబుతున్నారు. ఆర్ట్స్, క్రాఫ్ట్స్, నాటకాల ప్రదర్శనలోను విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.

అవార్డుల పంట

బొమ్మలతో రకరకాల వినూత్న పద్ధతుల్లో బోధన సాగిస్తున్న పిల్లి గోవిందరాజులకు పలు అవార్డులు లభించాయి. 2018లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికై సీఎం చంద్రబాబునుంచి అవార్డు అందుకున్నారు. సదరన్ ఇండియా సైన్స్‌ఫేర్‌లో-2017 అవార్డుతో పాటు రాష్ట్రస్థాయిలో 2015లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఎక్సలెన్స్ అవార్డు, 2016లో సద్గురు అవార్డు, 2018లో విద్యాశ్రీ అవార్డు, 2014లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, 2012లో గురుబ్రహ్మ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, ఆచార్య దేవోభవ అవార్డు సహా పలు పురస్కారాలు లభించాయి. వివిధ సంస్థల నుంచి జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్నారు.



ఆర్ట్ లీఫ్ కార్వింగ్ ద్వారా గాంధీజీ, యోగాసనాలు, అంబేడ్కర్ చిత్రాలు రూపొందించిన మాస్టారు



కార్వింగ్ కళలో ప్రావీణ్యత

చైనాలో ప్రసిద్ధిగాంచిన కార్వింగ్ కళల్లో గోవిందురాజులు ప్రావీణ్యత పొందారు. ఆకులను అనుకూలమైన రీతిలో కట్‌చేసే లీఫ్ కార్వింగ్‌తో పాటు సోప్ కార్వింగ్, విజిటబుల్స్, ఫ్రూట్స్ కార్వింగ్ ద్వారా ప్రముఖుల చిత్రాలు, పండుగలు, ప్రత్యేక దినోత్సవాలను వివరించే రీతిలో ఆకృతులు చెక్కడం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

క్రిస్మస్ వెలుగులు

- సర్వాంగసుందరంగా ప్రార్థనా మందిరాలు
- విద్యుత్ దీపకాంతులతో ఆకట్టుకుంటున్న చర్చిలు

(ఆంధ్రజ్యోతి, రాజమహేంద్రవరం సిటీ)

రాజమహేంద్రవరం నగరంలో క్రైస్తవ ప్రార్థనా మందిరాల వద్ద క్రిస్మస్ వెలుగులు ఆకట్టుకుంటున్నాయి. రంగురంగుల విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా ఆకర్షిస్తున్నాయి. రాజమహేంద్రవరంలో ఆల్‌కట్‌గార్డెన్స్‌లోని గ్లోరియాడెన్ లూథరన్ చర్చ్, సుబ్రహ్మణ్య మైదానంలోని హోలీట్రినిటీ చర్చ్, టీటీడీ కళ్యాణ మండపం రోడ్డులోని బెటర్స్ లూథరన్ చర్చ్, జాంపేట సెయింట్ పాల్స్ చర్చ్, లూథర్‌గిరి చర్చ్‌ల్లో ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేశారు.



రాజమహేంద్రవరంలో స్టార్‌ల ఆకారంలో ప్రత్యేక విద్యుత్ వెలుగులతో ఆకట్టుకుంటున్న చర్చి



రాజమహేంద్రవరం హోలీట్రినిటీ చర్చి వద్ద ఆకట్టుకుంటున్న క్రిస్మస్ ట్రీలు విద్యుత్ కాంతులు



రాజమహేంద్రవరం సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి వద్ద ప్రత్యేక ఆకర్షణగా లైటింగ్

కబళిస్తున్న సంద్రం

- కొత్తపల్లి మండలం ఉప్పాడలో కోతకు గురవుతున్న తీరం
- కెరటాల ధాటికి కూలిన అంగన్‌వాడీ భవనం
- తీరప్రాంత గ్రామాల్లో ధ్వంసమవుతున్న మత్స్యకారుల ఇళ్లు



కొత్తపల్లి మండలం ఉప్పాడ సూరాడపేటవద్ద సముద్ర తీరంలో అలల ధాటికి కూలిన ఇళ్లు





కొత్తపల్లి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ, కోనపాపపేట గ్రామాలను సముద్రం కబళిస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం ఉప్పాడ తీరప్రాంత గ్రామాలపై అధికంగా చూపిస్తోంది. సముద్రంలో రాకాసి అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి.

అలల ఉధృతి కారణంగా తీర ప్రాంత గ్రామాల్లో ఉదయం కనిపించిన ఇళ్లు సాయంత్రానికి, సాయంత్రం కనిపించినవి ఉదయానికి కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది. గురువారం రాత్రి నుంచి ఈదురుగాలులతో సముద్రం ఉప్పొంగుతోంది. కెరటాల అలజడితో మత్స్యకారుల ఇంటి పునాదులు కోతకు గురై ఉదయానికి సముద్రం గర్భంలో కలిసిపోతున్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నంలోపు సముద్రంలో ఏర్పడే పోటు, పాట్లకు 30మంది మత్స్యకారులకు చెందిన ఇళ్లు సముద్రంలో కలిసిపోయాయి. చేతికి అందిన సామాన్లతో బాధిత మత్స్యకారులు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీస్తున్నారు. ఎన్నేళ్ల నుంచి తుఫాన్, అల్పపీడనాలు ఏర్పడడం, ఒడ్డునఉన్న గుడిసెలు కెరటాల ధాటికి సముద్రంలో కలిసిపోవడం జరుగుతూనే ఉంది. ప్రస్తుతం ఏర్పడే తుఫాన్‌లకు ఏ సమయంలో ఎలా ఉంటుందో తెలియకపోవడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నామని మత్స్యకారులు వాపోతున్నారు. నవంబరు, డిసెంబరు నెలల్లో వరుసగా అల్పపీడనాలతో వేట చేసేందుకు వీలులేక ఉపాధికి ఆటంకం ఏర్పడిందని, ప్రభుత్వం ఎటువంటి సాయం అందించలేదని వారు ఆరోపిస్తున్నారు. తక్షణసాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

నేడు కాకినాడలో...
ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

- జడ్పీటీసీలకు కాస్త ఊరట
- పదకొండు నెలల గౌరవ వేతనం మంజూరు
- 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల



కాకినాడ సిటీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నిధులు లేవు.. నిధులు లేవు.. గౌరవ వేతనాల ఊసే లేదు.. అని ఆవేదన చెందుతున్న జడ్పీటీసీలకు కాస్త ఊరట లభించింది. శనివారం కాకినాడలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం, 1 నుంచి 7 వరకు స్థాయీ సంఘాల సమావేశాలు జరగనున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా గత స్థాయీ సంఘ సమావేశాలను ఎటువంటి చర్చ లేకుండానే ముగించారు. ఈ దఫా సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశాలున్నాయి. గత జడ్పీ సమావేశంలో గౌరవ వేతనాల కోసం గళం విప్పిన జడ్పీటీసీల ఆశలు చిగురించాయి. పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత సభ్యులకు బకాయిపడిన 16 నెలలకు గాను 11 నెలల వేతనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో జడ్పీ యంత్రాంగం నిధుల మంజూరు కోసం సీఎస్ఎంఎఫ్‌కు బిల్లు పెట్టింది. 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకు విడుదల చేయడంతో మండలాల్లో పనుల్లో కదలిక వచ్చింది.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 61 జడ్పీటీసీ స్థానాలకు 59 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఈ ఎన్నికలకు టీడీపీ దూరంగా ఉంది. దీంతో జడ్పీ పాలకవర్గం ఏకపక్షంగా ముందుకు సాగింది. వైసీపీ ప్రభుత్వంలో జడ్పీటీసీల వాణి వినిపించే అవకాశం లేకుండా పోయింది. కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పాడేరు జిల్లాల పరిధిలో ఉమ్మడి జడ్పీ ఉంది. ఎంతో ప్రయాసపడి 100 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి సమావేశాలకు వచ్చే సభ్యులకు నిరాశే మిగిలేది. నాలుగు జిల్లాల నుంచి పూర్తిస్థాయిలో అధికారులు రాని పక్షంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలకు వివరణ లభించేది కాదు.

ఆరు నెలల క్రితం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జడ్పీ సమావేశాల్లో సమగ్ర సమాచారం లభిస్తోంది. ఆయా జిల్లాల అధికారులు కచ్చితంగా వచ్చేలా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించడంతో సమావేశాలు సజావుగా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన జడ్పీ సమావేశంలో గౌరవ వేతన బకాయిల కోసం జడ్పీటీసీలు ముకుమ్మడి నిరసనకు దిగారు. సమావేశాన్ని బహిష్కరిస్తామని హెచ్చరించారు. దీంతో కలెక్టర్ జోక్యం చేసుకుని ప్రభుత్వానికి లేఖ పంపుతామని, తదుపరి సమావేశానికి వేతన బకాయిలు మంజూరు చేసేలా సంప్రదింపులు జరుపుతామని స్పష్టం చేశారు. ఈ మేరకు జరిపిన సంప్రదింపుల మేరకు వేతన బకాయిలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో ఒక్కో జడ్పీటీసీ సభ్యుడికి నెలకు రూ.6వేల గౌరవవేతనం చొప్పున 11నెలలకు రూ.66 వేలు అందనుంది. 59 మంది సభ్యుల్లో జడ్పీ చైర్మన్‌ను మినహాయిస్తే 58 మంది సభ్యులకు రూ.38.28 లక్షల వేతన బకాయిలు విడుదల కానున్నాయి.

అధికారులు విధిగా హాజరు కావాలి: సీఈవో

శనివారం ఉదయం 10.30 గంటలకు కాకినాడలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం, 1 నుంచి 7 స్థాయీ సంఘాల సమావేశాలకు సంబంధిత శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని జడ్పీ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు కోరారు. పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనలకు లోబడి ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. జడ్పీ సర్వసభ్య సమావేశానికి జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, స్థాయీ సంఘాల సమావేశాలకు ఆయా సంఘాల చైర్మన్లు అధ్యక్షత వహిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, జడ్పీటీసీలు, స్థాయి సంఘాల సభ్యులు హాజరవుతారని చెప్పారు.

కౌన్సిలింగ్‌లో 36 మందికి ఉద్యోగోన్నతి



కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న డీఈవో రమేష్

కాకినాడ రూరల్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడ మున్సిపల్, కార్పొరేషన్ పరిధిలోని గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల ఉద్యోగోన్నతుల ప్రక్రియను శుక్రవారం కౌన్సిలింగ్ పద్ధతిలో కాకినాడ జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో డీఈవో పి.రమేష్ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి వెబ్‌సైట్‌లో పొందుపరిచిన సీనియారిటీ లిస్టులో వున్న ఉపాధ్యాయులు 1:3 నిష్పత్తిలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, సర్వీసు పుస్తకంతో కౌన్సిలింగ్‌కు వచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల నుంచి 72 మంది, మున్సిపల్ పాఠశాలల నుంచి 36 మంది హాజరయ్యారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలకు సంబంధించి 24 మందికి, మున్సిపాల్టీ పాఠశాలలకు సంబంధించి 12 మందికి ఉద్యోగోన్నతి కల్పించినట్టు డీఈవో చెప్పారు.

నన్నయ విశ్వవిద్యాలయంలో
పిల్లల మనస్తత్వ శాస్త్రం కోర్సు

దివాన్‌చెరువు, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మనస్తత్వశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైల్డ్ అండ్ అడాలసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ పీజీ డిప్లొమా కోర్సును అందరూ సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య వైశ్రీనివాసరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. మనస్తత్వశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఇప్పటివరకు రెండు బ్యాచ్‌లు ఈ కోర్సును పూర్తిచేశాయని, ప్రస్తుతం మూడో బ్యాచ్ అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామన్నారు. ఏడాది కాల పరిమితితో 40 సీట్లతో ఈ కోర్సు నిర్వహిస్తున్నామన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు పీజీ డిప్లొమా కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల వారు జనవరి 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, 22న కౌన్సిలింగ్ జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 92462 87989 నెంబరును సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపాల్ పి.విజయనిర్మల, డీన్ కేవీ స్వామి, కోర్స్ కో-ఆర్డినేటర్ నక్కిన నారాయణ, అధ్యాపకులు రాజశేఖర్, సీహెచ్ భవానీ తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప కులపతి శ్రీనివాసరావు

కాకినాడ-వేమగిరి-జొన్నాడ రోడ్లకు
రూ.4.30 కోట్లతో డీపీఆర్ ఆమోదం

కలెక్టరేట్ (కాకినాడ), డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ-వేమగిరి కెనాల్ రోడ్డు, కాకినాడ-జొన్నాడ రోడ్ల నిర్మాణానికి సంబంధించి డిటైల్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) రూపకల్పనకు రూ.4.30 కోట్లతో పరిపాలనా ఆమోదం లభించింది. నాలుగు వరుసల రోడ్ల నిర్మాణానికి భూమి సేకరణ, ఇతర పనుల నిర్వాహణకు ఈ నిధులను వినియోగిస్తారు. సుమారు 118 కిలో మీటర్ల వరకు నాలుగు వరుసలుగా నిర్మించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధమవుతోంది. కాకినాడ నుంచి వేమగిరి వరకు నిర్మించే రోడ్డు జాతీయ రహదారి 16లో కలుస్తాయి. కాకినాడ, రామచంద్రపురం, మండపేట మీదుగా జొన్నాడ వద్ద జాతీయ రహదారి 16లో కలుపుతారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న ఈ రోడ్లను నిర్మించడం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయని కాకినాడ ఆర్అండ్‌బీ ఎస్ఈ జి.కంఠు తెలిపారు.

అన్నవరం దేవస్థానం పీఆర్వోగా కృష్ణారావు

అన్నవరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానం పీఆర్వోగా డీవీఎస్ కృష్ణారావును నియమిస్తూ ఈవో సుబ్బారావు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు పీఆర్వోగా ఉన్న కొండలరావుకు ఆలయం, కేశఖండనశాల విభాగాలు కేటాయించారు. ఆయనతో పాటు మరో ముగ్గురు ఉద్యోగులను అంతర్గతంగా బదిలీ చేశారు.

30 గంటలు..నరకయాతన!

- యాంత్రిక లోపంతో నిలిచిపోయిన బోట్లు
- చేపల వేటకు వెళ్లి సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు
- అల్లవరం మండలం ఓడలరేవుకు సురక్షితంగా చేర్చిన అధికారులు


అల్లవరం మండలం ఓడలరేవు జెట్టికి చేరిన మత్స్యకారులతో మెరైన్ సీఐ మూర్తి, ఎస్ఐ విలియమ్స్

అల్లవరం/కాట్రేనికోన డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): 4 రోజుల క్రితం బోటుపై సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుల బోట్లు చెడిపోయి 30 గంటలు నడిసంద్రంలో తిండిలేక నరకయాతన పడ్డారు. వారిని అధికారులు శుక్రవారం సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చారు. వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా కాకినాడ సూర్యనగర్‌కు చెందిన ఒక బోటులో ఏడుగులు మత్స్యకారులు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరానికి చెందిన మరొక బోటులో ఏడుగులు మత్స్యకారులు ఈనెల 16వ తేదీ తెల్లవారుజామున సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. 19వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కొత్తపాలెం వద్ద భైరవపాలెనికి 7.6 నాటికన్ మైళ్ల దూరంలో యాంత్రిక లోపం వల్ల రెండు మత్స్యకార బోట్లు సముద్రంలో చిక్కుకుపోయాయి. 30 గంటల పాటు సాయం అందక ఉండిపోయారు. అయితే శుక్రవారం కాకినాడకు చెందిన మత్స్యకారులకు సాయం అందడంతో వారి బోటులో కాకినాడ వెళ్లిపోయారు. అల్లవరానికి చెందిన ఏడుగురు మత్స్యకారులు నడిసంద్రంలో ఉండిపోయారు. కాకినాడ మెరైన్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని ఓడలరేవు మెరైన్ సీఐకు ఫోన్ చేశారు. ఈ నేపథ్యంలో విశాఖ మెరైన్ ఎస్పీ రవివర్మ ఆదేశాలతో ఓడలరేవు మెరైన్ సీఐ ఎంవీవీఎస్ఎన్.మూర్తి, ఎస్ఐ జి.విలియమ్స్ స్పందించి శుక్రవారం కొమరగిరిపట్నానికి చెందిన కొపనాతి భవానీ శంకర్ పెద్దబోటును సంఘటనా స్థలానికి పంపించారు. అయితే మత్స్యకారులను రక్షించే సమయంలో చు క్కాని గరికెన బుజ్జి సముద్రంలో ప్రమాదవశాత్తు జారీ పడిపోగా తాడు సాయంతో సహచర మత్స్యకారులు రక్షించారు. బోటు డ్రైవర్ గుర్రాల రాము కాలికి గాయమైంది.


మత్స్యకారులను ఒడ్డుకు చేర్చిన భవాని శంకర్

చేపల వేటకు వెళ్లి తిరిగి వస్తుండగా బోటు ఇంజన్ చెడిపోయిందని, ఆ బోటులో 30 గంటలు నరక యాతన పడ్డామని గుర్రాల రాము, చొల్లంగి అప్పారావు, చొక్కా శివాజీ, దాసరి దుర్గ, గరికెన బుజ్జి, వంక సత్తిబాబు, గోసల మణికంఠలు అధికారులకు తెలిపారు. తినడానికి తిండిలేక ఉన్న కొద్దిపాటి అన్నం తిని గడిపామన్నారు. శుక్రవారం సాయంత్రం భవానీ శంకర్ బోటులో అల్లవరం మండలం ఓడలరేవు జెట్టికి చేరుకున్నామని, మెరైన్ అధికారుల చొరవతో తాము సురక్షితంగా బయటపడ్డామన్నారు. ఒడ్డుకు చేరినవారిని మెరైన్ సీఐ మూర్తి, ఎస్ఐ జి.విలియమ్స్, మత్స్యశాఖ అసిస్టెంట్ అనిత సురక్షిత ప్రాంతానికి తరలించారు. గతంలో సముద్రంలో బోట్లు తిరగబడి చెడిపోయిన సంఘటనలో పలువురిని రక్షించి ఒడ్డుకు చేర్చానని భవానీ శంకర్ తెలిపాడు.

పెరుగు ప్యాకెట్ కోసం వెళ్లి వస్తుండగా..

హైవేపై రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరి మృతి

మరొకరి పరిస్థితి విషమం


సంఘటనా స్థలంలో చెల్లాచెదురుగా పడి ఉన్న వాహనాలు

తొండంగి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తొండంగి మండలం బెండపూడి సెంటర్‌లో జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెండపూడికి చెందిన గెల్లి శ్రీనివాసరావు (52) గ్రామంలో పని ముగించుకుని తాను నివాసం ఉండే తారకరామా కాలనీ వైపు ఎక్సెల్ బండిపై హైవే దాటుతున్నాడు. అదే సమయంలో ఎస్.అన్నవరం గ్రామానికి చెందిన వెన్నెల వీరబాబు(30) స్కూటీపై కత్తిపూడి వైపు నుంచి వస్తుండగా 2 వాహనాలు బలంగా ఢీకొన్నాయి. దీంతో రహదారిపై చెల్లాచెదురుగా పడిపోయాయి. జరిగిన ప్రమాదంలో శ్రీనివాసరావు తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావమైంది. వీరబాబుకు కూడా తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో వారిని తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాసరావు అక్కడ మృతిచెందగా వీరబాబు చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. శ్రీనివాసరావుకు భార్య రత్నం, కుమార్తె, కుమారుడు ఉన్నారు. తారక రామా కాలనీలో హైవేను ఆనుకుని కాకా హోటల్ నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు.


మృతిచెందిన శ్రీనివాస రావు(ఫైల్)

పెరుగు ప్యాకెట్ కోసం వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదంలో మృత్యువాత పడడాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. క్షణాల్లో విగత జీవిగా మారిన తండ్రిని చూచి బిడ్డలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే హైవే సిబ్బంది ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. తొండంగి ఎస్ఐ జగన్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వినూత్న ఆలోచనలతో సత్ఫలితాలు

కేఐఐటీ పరిశోధనా అభివృద్ధి ఆవిష్కరణల డైరెక్టర్ జనరల్



సదస్సులో అతిథులకు వరి కంకులతో స్వాగతం పలికిన జీజీయూ యాజమాన్యం

రాజానగరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వినూత్న ఆలోచనలతో ముందడుగు వేస్తే మంచి ఫలితాలను పొందవచ్చని భువనేశ్వర్‌లోని కేఐఐటీ పరిశోధనా అభివృద్ధి ఆవిష్కరణల డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ సూఆర్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం(జీజీయూ)లో స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో వ్యవసాయ ఆవిష్కరణ సదస్సును చాన్సలర్ కేవీవీ.సత్యనారాయణరాజు శుక్రవారం ప్రారంభించారు. మృత్యుంజయ మాట్లాడుతూ ఆవిష్కరణలకు ఇన్వేస్ట్‌మెంట్లకు నిధులు ప్రధానం కాదని, భిన్నంగా ఆలోచించడం ముఖ్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ నూతన ఆవిష్కరణలకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. వ్యవసాయ విభాగంలో బీఎస్సీ పూర్తిచేసిన వారికి స్టార్టప్‌లకు ఎన్నో అవకాశాలున్నాయని ఆ దిశగా పయనించాలని సూచించారు. మరో ముఖ్యఅతిథి రాజ రాంనగర్‌లోని ఆర్ఐటీ డైరెక్టర్ పివి కడోలి మాట్లాడుతూ సాంకేతిక పరిశోధనలో పరస్పరం విజ్ఞాన మార్పిడి కార్యక్రమాలను జీజీయూతో కలిసి నిర్వహిస్తామన్నారు. సదస్సులో జీజీయూ ప్రోచాన్సలర్ కె.శశికిరణ్‌వర్మ, కేకేహెర్బల్ సంస్థల మేనేజర్ కేర్ కదం, సీటీఆర్ఐ డైరెక్టర్ ఎం.శేషు మాధవ్, వీసీ యు.చంద్రశేఖర్, వీఐటీ ఏపీ డైరెక్టర్ అమిత్‌చవాన్, ఏఐసీటీఈ ఐపీ అండ్ టీటీ ఏపీ హెడ్ ఐఎస్ భీమలింగేశ్వర రెడ్డి, రాష్ట్ర ఉన్నత మండలి అకాడమిక్ అధికారి శ్రీరంగంమ్యాధ్యూ ఉన్నారు.

'ప్రత్యేక జాబ్‌చార్ట్ ప్రకటించాలి'

సర్పవరం జంక్షన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ విస్తరణ అధికారులకు ప్రత్యేక జాబ్‌చార్ట్ ప్రకటించాలని, రైతు సేవా కేంద్రాల్లో నియమించరాదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.వేణుమాధవరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కాకినాడ ఆత్మ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏఈఓల సంఘం అధ్యక్షులుగా సీహెచ్ నాగరాజు (కోనసీమ), కార్యదర్శిగా యువీ.సతీష్ (కాకినాడ), కోశాధికారిగా ఎం.నాగేశ్వరరావు (తూర్పుగోదావరిజిల్లా), సహ అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాస్ (కోనసీమ), ఉపాధ్యక్షులుగా శివకుమారి, దుర్గారావు, శివ, గౌడ్, ప్రచార కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా స్వామిదాస్‌నోవా, కృష్ణయ్య, సోమిరెడ్డి, ఆడిటర్‌గా గోపీనాథ్, కార్యవర్గ సభ్యులుగా భవనేశ్వరి, కృష్ణవేణి, వసంత, శాంతి కమల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా విశాఖ జిల్లా అధ్యక్షుడు త్రివిక్రమరావు, సహాయ ఎన్నికల అధికారిగా రాష్ట్ర కోశాధికారి సుభానీ వ్యవహరించారు.

పంటకు బీమా.. రైతుకు ధీమా

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పేరిట పంటలకు బీమా సౌకర్యం

కరువుతో పాటు.. విపత్తుల్లోనూ ఉపయోగం

నెలాఖరు వరకే గడువు



సామర్లకోట, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పేరిట రైతులు సాగుచేసిన పంటలకు బీమా సౌకర్యాన్ని కల్పిస్తోంది. మరో పది రోజుల్లో గడువు ముగియనుంది. రబీ సాగుకు సమాయత్తం అవుతున్న ప్రస్తుత తరుణంలో బీమా పథకం సద్వినియోగంపై వ్యవసా యాధికారులు మరింత చైతన్యం తీసుకురావాల్సి ఉంది. ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్టం జరిగినపుడు రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. కేంద్ర ప్రభుత్వం 2016 నుంచి ఈ పథకాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పథకంలో లబ్ధి పొందేందుకు సీఎస్‌సీ సెంటర్లు, మీసేవ పోర్టలలో ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు రైతులు సాగు చేసిన పంటలకు వాటాగా కొంత నగదును చెల్లించి బీమా నమోదు చేయించుకోవాలి.

బీమా పొందేదిలా..

ప్రకృతి వైరీత్యాల వల్ల చీడపీడలు, ఈదురు గాలుల కారణంగా పంటలు దెబ్బతిన్నప్పుడు ప్ర భుత్వం నిర్ణయించిన జిల్లా, మండల, గ్రామాల యూనిట్ ప్రాతిపదికన బీమా చేయించుకున్న రైతులకు నష్టపరిహారం పొందే అవకాశం ఉంటు ంది. బీమా కోసం ఎంపిక చేసిన పంటలకు బ్యాం కుల నుంచి రుణాలు పొందిన రైతులకు ఆయా బ్యాంకులు కూడా రైతులకు బీమాను నమోదు చేస్తున్నాయి. రుణాలు తీసుకోని రైతులు, కౌలు రైతులు ఫసల్‌బీమా చేయించుకోవాలంటే దర ఖాస్తు పూర్తిచేసి సంబంధిత పత్రాల ద్వారా సీఈసీలలో బీమా చేయించుకోవాలి.

ఎకరానికి బీమా వివరాలు

పంట	రైతువాటా	ప్రీమియం(రూ.)	బీమా(రూ.)
వరి	0.40శాతం	215	43,000
మొక్కజొన్న	0.30శాతం	105	35,000
శనగలు	1.15శాతం	368	32,000

పథకంలో ప్రధాన అంశాలు

ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజనలో రబీ సీజన్‌లో సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ధర చెల్లించి బీమా చేయించుకోవాలి. ఇదే బీమా పథకంలో శనగలు, మినుములు, ఎండు మిర్చి, జొన్న పంటలకు కూడా వర్తింపజేసేలా ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే పంట సాగుచేసిన తర్వాత బీమా చేయించుకునేందుకు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదై ఉండాలి. అవసరమైన పత్రాలు జతపరుస్తూ ప్రభుత్వం అనుమతించిన మీ సేవ, సీఈ సీ కేంద్రాల ద్వారా ఈ పథకంలో ఐచ్ఛికంగా చేరవచ్చు.

పంట కోతల తర్వాత..

పంతకోతల తర్వాత పొలంలో ఆరబెట్టిన పంటలకు వర్షాలు, తుపాను, అకాల వర్షాల వల్ల పంటనష్టం జరిగినపుడు అధికారులు వేసిన అంచన మేరకు రైతులకు నష్టపరిహారం అందిస్తారు.

గడువు పెంచితే ప్రయోజనం...



2016లో ఈ పథకం వచ్చినా సరైన అవగాహన లేని కారణంగా ఇంకా చాలామంది రైతు లు బీమా చేయించుకోలేదు. ప్రస్తుతం అధికా రులు అవగాహన కల్పిస్తున్నా బీమా చేయిం చుకునేందుకు నెలాఖరు వరకే ఉన్నందున కేవలం పది రోజుల మాత్రమే వ్యవధి ఉన్నం దున మరింత అవగాహన అవసరం. రబీ వ్యవసాయపనులు ఇప్పుడిప్పుడే ప్రారంభమవు తున్నందున జనవరి నెల వరకూ గడువు పెంచితే రైతులకు మరింత ప్రయోజనంగా ఉంటుంది.

బీవీ.సత్యనారాయణ, వరి రైతు, సామర్లకోట

కిక్..వచ్చింది!

- పిఠాపురంలో ముగిసిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు
- ఓవరాల్ చాంఫియన్‌షిప్ కైవసం చేసుకున్న విశాఖ జిల్లా
- రెండో స్థానంలో నిలిచిన శ్రీకాకుళం జిల్లా
- జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు పదిమంది ఎంపిక


రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజుల పాటు జరిగిన 8వ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు శుక్రవారం సాయంత్రంతో ముగిశాయి. వివిధ జిల్లాల నుంచి 150మందికి పైగా బాక్సర్లు పాల్గొన్నారు. బాక్సర్ల బరువు ఆధారంగా వారిని పది కేటగిరీలుగా విభజించి పోటీలు నిర్వహించారు. ప్రతి విభాగంలో ఒకరికి గోల్డ్ మెడల్, మరొకరి సిల్వర్ మెడల్ అందించగా, ఇద్దరికి బ్రాంజ్ మెడల్స్ బహుకరించారు. శుక్రవారం జరిగిన ఫైనల్ పోటీలను తిలకించేందుకు విద్యార్థులు, ప్రజలు అధికంగా తరలివచ్చారు. ఈ పోటీలు చివరివరకూ ఉత్కంఠభరితంగా జరిగాయి. ఓవరాల్ చాంఫియన్‌షిప్ విశాఖ జిల్లా బాక్సర్లు కైవసం చేసుకోగా, రెండో స్థానంలో శ్రీకాకుళం జిల్లా నిలిచింది. పది విభాగాల్లో స్వర్ణ పతకాలు సాధించిన పదిమంది బాక్సర్లను జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక చేశారు. వారు ఉత్తరప్రదేశ్‌లో జనవరి 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకూ జరిగే ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మణరావు ప్రకటించారు. పోటీల్లోని విజేతలకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బి.శ్రీనివాసకుమార్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత డాక్టర్ ఐ.వెంకటేశ్వరరావు, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి బి.లక్ష్మణదేవ్, పి.లక్ష్మణరావు బహుమతులు, మెడల్స్ బహుకరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అల్లవరపు నగేష్, రాయుడు శ్రీనుబాబు, కేతవరపు కృష్ణ, పాఠశాల విద్యాకమిటీ వైస్‌చైర్మన్ సూర్యావతి, బల్ల నవీన్‌వంశీ, సాయిఅఖిల్, కె.చిన్నబ్బాయి, జె.ప్రసాదరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.


ఫైనల్స్‌లో తలపడుతున్న క్రీడాకారులు

మెడల్స్ సాధించిన బాక్సర్లు వీరే

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల 47-50కిలోల విభాగంలో పి.పవన్(విశాఖ జిల్లా) గోల్డ్‌మెడల్ సాధించగా, వై.ప్రభుదాస్(తిరుపతి)కి సిల్వర్‌మెడల్, ఎస్.రాంబాబు(కడప), ఎమ్.జయంత్ సాయిస్వరూప్(మన్యం)లకు బ్రాంజ్‌మెడల్స్ లభించాయి. 50-55కిలోల విభాగంలో సీహెచ్.జన్నేశ్వరరావు(శ్రీకాకుళం), పి.ప్రసాద్(విశాఖ)లకు గోల్డ్, సిల్వర్ మెడల్స్, బాలగణేష్‌రెడ్డి(కడప), సూర్యదేవేందర్(నంద్యాల)లకు బ్రాంజ్‌మెడల్స్.. 55-60 కిలోల విభాగంలో పి.అపల్రాజు(శ్రీకాకుళం), డి.సందీప్(విశాఖ)లకు గోల్డ్, సిల్వర్.. ఎస్‌కే బాజీబాబా(ఎన్టీఆర్‌జిల్లా), పి.దిగ్విజయ్(కడప)లకు బ్రాంజ్‌మెడల్స్.. 60-65కిలోల విభాగంలో భానుప్రకాష్(విశాఖ), పి.విశేశ్వరరావు(శ్రీకాకుళం)లకు గోల్డ్, సిల్వర్ మెడల్స్.. జయసాయితరుణ్(నెల్లూరు), ఎన్.సతీష్(పశ్చిమగోదావరి)లకు బ్రాంజ్ మెడల్స్ లభించాయి.

65-70కిలోల విభాగంలో ఎం.అంజనీకుమార్(విశాఖ), లోకేష్(శ్రీకాకుళం)లకు గోల్డ్, సిల్వర్.. పి.బాలాజీ(తిరుపతి), కె.చంద్రశేఖర్(విజయనగరం)లకు బ్రాంజ్‌మెడల్స్, 70-75కిలోల విభాగంలో ఎస్‌కే ముజీబ్ రహ్మాన్(విశాఖ), ఎస్.ఏసు(శ్రీకాకుళం)లకు గోల్డ్, సిల్వర్.. ఎన్.హరికృష్ణ, బి.కార్తీక్(అనంతపురం)లకు బ్రాంజ్.. 75-80కిలోల విభాగంలో ఎస్.సాయితేజ(విశాఖ), కె.శ్రీకాంత్(శ్రీకాకుళం)లకు గోల్డ్, సిల్వర్.. ఎం.సాగర్(నెల్లూరు), జి.పవన్‌కుమార్(ఎన్టీఆర్‌జిల్లా)లకు బ్రాంజ్.. 80-85కిలోల విభాగంలో వి.శ్రీధర్(పశ్చిమగోదావరి), ఎం.దినేష్‌రెడ్డి(అనంతపురం)లకు గోల్డ్, సిల్వర్.. బి.జగదీష్‌నాయుడు(కడప), కె.రామ్(కడప), 85-90కిలోల విభాగంలో ఎల్.సాయివెంకట్(పశ్చిమగోదావరి), డి.మనోజ్‌కుమార్(శ్రీకాకుళం)లకు గోల్డ్, సిల్వర్.. టి.జస్వంత్(ప్రకాశం), వి.అభిషేక్(విజయనగరం)లకు బ్రాంజ్ మెడల్స్ లభించగా, 90కిలోలు అంతకంటే అధిక బరువు కలిగిన వారి విభాగంలో ఆర్.హేమంత్‌కుమార్(శ్రీకాకుళం) గోల్డ్‌మెడల్ సాధించగా, వై.వినయ్(ఎన్టీఆర్) సిల్వర్‌మెడల్, బి.ద్రావిడ్(బాపట్ల జిల్లా), డి.వెంకటేశ్వరుడు(విజయనగరం)లు బ్రాంజ్ మెడల్స్ గెలుపొందారు.

పట్టపగలు నగల షాపులో చోరీకి యత్నం

విఫలయత్నం చేసిన ఇద్దరు యువకులు

వీరిలో ఒకరు సచివాలయ ఉద్యోగి

బాధితుల కేకలు..పట్టుకున్న స్థానికులు

దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత

అన్నవరంలో ఘటన


చోరీకి యత్నించిన ఇద్దరు యువకులను పట్టుకున్న స్థానికులు


గాయపడిన నగలు దుకాణ యాజమాని భార్య రాజేశ్వరి


దుకాణంలో పనిచేసే వ్యక్తికి గాయాలు

అన్నవరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రెండురోజులు క్రితం కాకినాడ తనిష్క్ షోరూమ్‌లో పట్టపగలు బంగారం దొంగతనం సంఘటన మరువక ముందే శుక్రవారం అన్నవరంలో ఒక నగల దుకాణంలో దుకాణ యజమాని, అతని సతీమణి, మరో వ్యక్తిపై ఇద్దరు యువకులు పట్టపగలు సుత్తితో దాడి చేసి సుమారు రెండు కిలోల బంగారం తస్కరించేందుకు ప్రయత్నించడంతో వారి కేకలతో స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. చోరీకి యత్నించిన ఇద్దరు యువకుల్లో ఒకరు సచివాలయ ఉద్యోగి కావడం కొసమెరుపు. ఆ సమయంలో వారు గంజాయి మత్తులో ఉన్నట్టు స్థానికులు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే కాకినాడ జిల్లా అన్నవరం స్టేషన్‌రోడ్డులో జీవన్ జ్యూయలర్స్ నగలు దుకాణం ఉంది. శుక్రవారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో తొండంగి మండలం కొత్తపల్లికి చెందిన మామిడి రాజు (22), ఉద్దగిరి అఖిల్ (24) నగల దుకాణంలో ఉన్న యజమాని లక్ష్మణరావు, ఆమె సతీమణి రాజేశ్వరి, షాపులో పనిచేసే మంగరాజుపై సుత్తితో దాడిచేసి సుమారు రెండుకిలోల నగలు దోచుకెళ్లేందుకు ప్రయత్నం చేయగా వారు కేకలు వేయడంతో స్థానికులు అక్కడకు చేరుకుని యువకులకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ముందుగా క్షతగాత్రులను తుని ఏరియా ఆసుపత్రికి తరలించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సీఐ సూరి అప్పారావు, అన్నవరం ఎస్ఐ హరిబాబుల తుని ఆసుపత్రికి వెళ్లి బాధితుల నుంచి వాంగ్మూలం తీసుకుని కేసు నమోదు చేశారు. నిందితుల్లో ఒకడైన ఉద్దగిరి అఖిల్ తొండంగి మండలం సీతారామపురం గ్రామ సచివాలయ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బెట్టింగ్ వ్యసనాలకు లోను కావడంతో వారు చోరీల బాటపట్టినట్టు స్థానికులు చెప్పారు.

గోదావరి ఏటిగట్టుపై

భారీ కొండచిలువ

ఆలమూరు, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు వద్ద గోదావరి ఏటిగట్టుపై శుక్రవారం రాత్రి భారీ కొండచిలువ కనిపించింది. వాహనదారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కొండచిలువ వెళ్లేంతవరకూ నిలిచి ఉండిపోయారు.



క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

'శ్రీప్రకాష్'లో ప్రారంభమైన అంతర్ జిల్లా, రాష్ట్ర ఛాంపియన్‌షిప్ టీటీ పోటీలు


టీటీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన నానాజీ, ప్రముఖులు

పెద్దాపురం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. కాకినాడ సురేష్‌నగర్‌లో ఉన్న శ్రీప్రకాష్ సినర్జీస్ పాఠశాలలో సీతా నరసింహ క్షేత్ర మల్టీపర్పస్‌హాల్లో నిర్వహించిన ఏపీ అంతర్ జిల్లా, రాష్ట్ర ఛాంపియన్‌షిప్ టీటీ పోటీలను ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, నిత్య సాధనతోనే విజయం సాధించవచ్చన్నారు. టీఆర్ఈఏ ప్రెసిడెంట్ బీవీ కృష్ణారావు, కాకినాడ సీ పోర్టు ముఖ్య కార్యనిర్వాహణాధికారి మెర్ల మురళీధర్ మాట్లాడుతూ యువ ప్రతిభను పెంపొందించడంలో, క్రీడాకారుల మధ్య స్నేహ పూరిత వాతావరణాన్ని ఏర్పరచడంలో ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల డైరెక్టర్ సీహెచ్.విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు కేవలం విద్య మాత్రమే కాకుండా క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు కృషిచేస్తున్నట్టు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ టీటీ క్రీడాకారుడు ముక్కామలను స్మరించుకుని ఐదు నిమిషాలు మౌనం పాటించారు. పోటీలకు 12 జిల్లాల నుంచి 230 మంది క్రీడాకారులు, 35 మంది రిఫరీలు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏపీ టీటీ అసోసియేషన్ కార్యదర్శి పి.విశ్వనాథ్, వి.భాస్కరరామ్, రావు చిన్నారావు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

తెగిపడిన వ్యక్తి కాలు

ఎటపాక, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విజయవాడ-జగదల్‌పూర్ జాతీయ రహదారి మీద రాయనపేట మలుపు వద్ద శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని షిఫ్ట్ డిజైర్ కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లికి చెందిన కె.సాయి ఈశ్వర్ భద్రాచలం పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో విధులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రాయనపేట వద్దకు రాగానే నెల్లిపాక వైపు నుంచి భద్రాచలం వైపు వస్తున్న షిఫ్ట్ డిజైర్ కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో సాయి ఈశ్వర్ కుడి కాలు భాగం తెగి రహదారిపై పడింది. తీవ్ర రక్తస్రావం కావడంతో క్షతగాత్రుడిని వెంటనే భద్రాచలంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొబ్బరిచెట్టు పై నుంచి జారి పడి

దింపు కార్మికుడి మృతి


వెంకట్రావు (ఫైల్)

ముమ్మిడివరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం చినకొత్తలంకలో దింపు కార్మికుడు కొబ్బరిచెట్టుపై నుంచి జారిపడి మృతి చెందాడు. చినకొత్తలంక గ్రామానికి చెందిన కముజు వెంకట్రావు (59) గురువారం అదే గ్రామానికి చెందిన ఒక రైతు పొలంలో దింపు తీస్తుండగా ప్రమాదవశాత్తూ చెట్టుపై నుంచి జారిపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వెంకట్రావును పొలం రైతు, స్థానికులు 108 అంబులెన్సులో అమలాపురం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ జీజీహెచ్‌కు తరలించడంతో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడికి భార్య విజయలక్ష్మి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. దింపు కార్మికుడిగా జీవనం సాగిస్తున్న ఆ కుటుంబానికి వెంకట్రావు సంపాదనే ఆధారం. అందరితో కలిసిమెలసి ఉండే వెంకట్రావు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

మరిడమ్మకు పంచామృతాభిషేకం

పెద్దాపురం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక మరిడమ్మ దేవస్థానంలో అమ్మవారి జన్మనక్షత్రం మఖను పురస్కరించుకుని శుక్రవారం వైభవంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. వేదపండితులు ఆధ్వర్యంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేదపండితులు, అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మీ పాల్గొన్నారు.

సేవల విషయంలో పురోగతి సాధించాలి

మున్సిపల్ ఆర్డీ నాగనరసింహారావు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఆర్డీ నాగనరసింహారావు

పెద్దాపురం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీల్లో పన్ను వసూళ్లు, అభివృద్ధి పనులు, ప్రజలకు అందించే సేవల విషయంలో మరింత పురోగతిని సాధించాలని మున్సిపల్ ఆర్డీ సీహెచ్ నాగనరసింహారావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా స్థాయిలో మున్సిపాలిటీలకు చెందిన పలు విభాగాలపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, తదితర విభాగాలపై ఆయన సమీక్ష చేశారు. జిల్లా పరిధిలోని మున్సిపాలిటీల్లో పన్ను వసూళ్ల వేగాన్ని పెంచాలన్నారు. రావాల్సిన పన్ను బకాయిలపై దృష్టిసారించాలన్నారు. పన్ను బకాయిల మొత్తాన్ని పరిగణలోకి తీసుకుని ప్రజలనుంచి సక్రమంగా పన్ను వసూళ్లను చేపట్టాలన్నారు. ప్రజలకు జారీ చేసిన నోటీసులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పలు అభివృద్ధి పనుల ప్రగతిపై మున్సిపాలిటీల వారీగా సమీక్ష చేసి పలు సూచనలు చేశారు. పలు మున్సిపాలిటీల్లో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు పేర్కొన్నారు. అనంతరం పలు విషయాలపై సమీక్ష చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి, ఆర్వో చంద్రశేఖర్, మేనేజర్ జ్యోతీరాణీ, డీఈ ప్రకాశరావు, ఏఈ జీవప్రసాద్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ గైనిక్ వైద్యులకు శిక్షణ ప్రారంభం



కార్యక్రమంలో పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం

జీజీహెచ్ (కాకినాడ), డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆడపిల్లలను కన్నందుకు భర్త తరపు నుంచి హింస, మెడికో లీగల్ కేర్ లైంగిక హింసకు గురైన బాధితుల కోసం ప్రభుత్వ గైనిక్ వైద్యులకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సెమినార్ హాల్లో జరిగిన ఈ సమావేశానికి ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌వో డాక్టర్ రోణంకి రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా జెడ్పీ సీఈఓ లక్ష్మణరావ్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, మహిళా పీఎస్ డీఎస్పీ ఆర్.రామచంద్రరావ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పుస్తకావిష్కరణ చేశారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గైనకాలజీ వైద్యులందరూ కెపాసిటీ బిల్డింగ్ శిక్షణను పూర్తి గా అవగాహన చేసుకుని అమలు చేసే విధంగా శిక్షణ చేపట్టాలన్నారు. ఆర్ఎంసీ ఫోరెన్సిక్ హెచ్‌వోడి డా.పి.ఉమామహేశ్వరరావు గైనిక్ వైద్యులకు పీపీటీ ద్వారా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమం లో డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వరరావ్, డీపీఆర్వో నాగార్జున, డీసీహెచ్‌ఎస్ డా.స్వప్న, డెమో ప్రసాదరాజు, జీజీహెచ్, ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సీల నుంచి గైనిక్ వైద్యులు, డీఎంహెచ్‌వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలు ప్రారంభం

కార్పొరేషన్(కాకినాడ), డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలను కాకినాడ జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 80 పట్టణాల్లో ఉన్న కార్గో సెంటర్స్ ద్వారా 10 కిలోమీటర్ల పరిధిలో డోర్ డెలివరీ చేయుటకు ఏపీఎస్ ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని త్వరితగతిన అతి చౌకైన ధరలతో ఉన్న ఈకార్గో సర్వీస్‌లను ఉపయోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీపీటీవో ఆఫీస్ అసిస్టెంట్ మేనేజ్ ఎస్‌కె ఎం.బాషా, కాకినాడ డిపో అసిస్టెంట్ మేనేజర్ టి.బాలకృష్ణ, పీఆర్వో సీహెచ్ వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు

భూములు, సరిహద్దు వివాదాలు పరిష్కరిస్తున్నాం

పిఠాపురం రూరల్ పోలీసుస్టేషన్ తనిఖీలో ఎస్పీ విక్రాంత్ పాటిల్



పిఠాపురం రూరల్ పోలీసుస్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

పిఠాపురం రూరల్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): రీసర్వే తర్వాత భూములు, సరిహద్దు వివాదాలు పెరిగాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు. రెవెన్యూ, సర్వే అధికారుల సహకారంతో ఇటువంటి వాటిని పరిష్కరిస్తున్నామని, లేకుంటే కోర్టుల్లో పరిష్కరించుకోమని సూచిస్తున్నట్లు చెప్పారు. పిఠాపురం రూరల్ పోలీసు స్టేషన్‌ను ఆయన శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ పరిసరాలు, రికార్డులు, 2022-24 సంవత్సరాల మధ్య కేసుల పురోగతి తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొందరు వ్యక్తులు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టిస్తున్నారని, ఇటువంటి వాటిపై ఫిర్యాదులు వస్తే కేసులు నమోదు చేస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా నేరాలు అదుపులో ఉన్నాయని, రికవరీలు 40శాతం వరకూ చేయవలసి ఉందని తెలిపారు. ప్రతి సబ్‌డివిజన్ కార్యాలయానికి ఒక క్రైమ్ సీఐని నియమించామని చెప్పారు. వీరు రికవరీలపై దృష్టి పెడుతున్నారని చెప్పారు. పోలీసుసైరన్, రెడ్‌బల్బ్‌తో వాహనాలు వినియోగించడం సరికాదని, ఇటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పిఠాపురం మండలంలో ఆత్మహత్యల సంఘటలు అధికంగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ, అప్పులు, ఇతరత్రా సమస్యలతో వీరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వీటి నివారణకు గ్రామాల్లో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తనిఖీల్లో కాకినాడ డీఎస్పీ రఘువీర్, పిఠాపురం సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ గుణశేఖర్, పట్టణ ఎస్ఐ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయాలి

కాకినాడ రూరల్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో నూరుశాతం విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేలా ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు కృషిచేయాలని మధ్యాహ్న భోజన పథక సహాయసంచాలకులు వై.వినయ్ మోహన్ తెలిపారు. కాకినాడ రూరల్ మండలం తూరంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏడీ మధ్యాహ్న భోజనం ఆహార పదార్థాలను ఆయన తనిఖీచేసి పరిశీలించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు 50శాతం మంది మాత్రమే భోజనం చేస్తున్నారని ప్రధానోపాధ్యాయిని కడలి విజయదుర్గ తెలపడంతో మధ్యాహ్న భోజనపథక ఆవశ్యకతపై ప్రతీ విద్యార్థి తల్లిదండ్రులకు తరగతుల వారీగా సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయులు మాచరరావు, త్రిమూర్తులు తదితరులు ఉన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని తింటున్న ఎండీఎం ఏడీ వినయ్ మోహన్

సుందరయ్య జీవిత విశేషాల ఫొటో ఎగ్జిబిషన్



ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ప్రకాష్

పెద్దాపురం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కమ్యూనిస్టు దిగ్గజం, ప్రజల మనిషి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవిత విశేషాల ఫొటో ఎగ్జిబిషన్ స్థానిక వరహాలయ్యపేటలో ఉన్న యాసలపు సూర్యారావు భవనంలో శుక్రవారం నిర్వహించారు. సీపీఎం జిల్లా మహాసభల ప్రారంభం సందర్భంగా ఈ ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయగా సీపీఎం సీనియర్ నాయకుడు టీఎస్ ప్రకాష్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం ఆలోచించిన మనిషి సుందరయ్య అని, ఉద్యమమే ఊపిరిగా బతికిన నిస్వార్థ నాయకుడన్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు కాపాడాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు జి.బేబీరాణీ మాట్లాడుతూ సీపీఎం వ్యవస్థాపక కార్యదర్శి, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సుందరయ్య ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించడం ఎంతో ఆనందంగా ఉందన్నా రు. పార్లమెంట్‌కు సైకిల్‌పై వెళ్లిన నేత అని, కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన నాయకుడన్నారు. పలువురు వక్తలు సుందరయ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కరణం ప్రసాదరావు, గడిగట్ల సత్తిబాబు, నీలపాల సూరిబాబు, సిరిపురపు శ్రీనివాస్, రొంగల వీర్రాజు, వడ్డి సత్యనారాయణ, దారపురెడ్డి క్రాంతికుమార్ పాల్గొన్నారు.

కోతకు గురవుతున్న తీర ప్రాంతాన్ని పరిరక్షిస్తాం

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ

కొత్తపల్లి, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): తరచూ సముద్రకోతకు గురవుతున్న తీర ప్రాంతాన్ని కూటమి ప్రభుత్వం పరిరక్షిస్తుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ మత్స్యకారులకు హామీ ఇచ్చారు. ఉప్పాడ సూరాడపేటలో కోతకు గురైన అంగన్‌వాడీ భవనాన్ని, మత్స్యకారుల గృహాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. సముద్రకోత నుంచి తీరప్రాంతాన్ని శాశ్వతంగా రక్షించేందుకు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న మత్స్యకారుల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సాయం అందించేందుకు కృషి చేస్తానని వర్మ హామీఇచ్చారు. ఉప్పాడ, సూరాడపేటలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు ఆయన అందజేశారు. మత్స్యకారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



సూరాడపేటలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేస్తున్న వర్మ

గ్రామాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

గొల్లప్రోలు జడ్పీటీసీ



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న జడ్పీటీసీ ఉలవకాయల నాగలోవరాజు

గొల్లప్రోలు రూరల్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): గ్రామాలను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని గొల్లప్రోలు జడ్పీటీసీ ఉలవకాయల నాగలోవరాజు సూచించారు. గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జడ్పీటీసీ సభ్యులకు శుక్రవారం నిర్వహించిన శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడుతూ ఉన్న వనరులను వినియోగించుకుని అభివృద్ధి లక్ష్యాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నేమాని ఆదివిష్ణు, ఎంపీడీవో కర్రి స్వప్న, ఈవోపీఆర్డీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పిఠాపురంలో మినీ జాబ్‌మేళా

పిఠాపురం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం మినీజాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీనివాస్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం.కొండలరావు తెలిపారు. దక్కన్ ఫైన్ కెమికల్స్, మెడిప్లస్ ఫార్మసీ, యాక్సిస్ బ్యాంకు, ఇన్నోవాసోర్స్ తదితర కంపెనీల్లో పదో తరగతి నుంచి డిగ్రీ వరకూ చదివి 19-35 ఏళ్ల కలవారు అర్హులని చెప్పారు. అభ్యర్థులు బయోడేటా, సర్టిఫికెట్లు జిరాక్స్ ప్రతులతో ఉదయం 10గంటలకు పాలిటెక్నిక్ కళాశాల వద్దకు హాజరు కావాలని కోరారు.

నేడు, రేపు తాగునీటి సరఫరాకు అంతరాయం

గొల్లప్రోలు, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు పట్టణంలో ఈనెల 21,22వ తేదీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని నగరపంచాయతీ కమిషనర్ రవికుమార్ తెలిపారు. తాటిపర్తి బోర్లు నుంచి గొల్లప్రోలు రక్షిత తాగునీటి పథకానికి ఉన్న పాత పైపులైన్లు మార్చి కొత్తవి ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. కుళాయిల ద్వారా తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు విషయాన్ని గమనించి సహకరించాలన్నారు.

కాకినాడ రూరల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ప్రకాశ్

సర్పవరం జంక్షన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడుగా సీనియర్ రిపోర్టర్ ప్రకాశ్ ఎన్నికయ్యారు. శుక్రవారం రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ప్రకాశ్, కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా శీలి లక్ష్మణరావు, నాని, జాయింట్ కార్యదర్శి వి.రవికుమార్, కోశాధికారి సత్యనారాయణ, గౌరవ సలహాదారులుగా వి.అర్జున్, బి.భాస్కర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు ప్రకాశ్ తెలిపారు. ఎన్నిక అనంతరం నూతన పాలకవర్గం సభ్యులు గొడారిగుంటలో ఎమ్మెల్యే పంతం నానాజీ, టీడీపీ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణమూర్తి, పిల్లి అనంతలక్ష్మి, మాజీ మంత్రి కురసాల కన్నబాబులను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

కాకినాడ రూరల్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ మండలం కొవ్వూరు తారకరామానగర్‌కు చెందిన పైనున్న ఫొటోలోని బాలిక ఈనెల 18న మధ్యాహ్నం ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయిందని ఆ బాలిక అమ్మమ్మ షేక్ రహీమా ఫిర్యాదుచేసినట్లు ఇంద్రపాలెం ఎస్సై ఎం.వీరబాబు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9440796555 నెంబరుకు సమాచారమివ్వాలన్నారు.

భూ సమస్యల పరిష్కారమే ధ్యేయం



తాళ్లరేవు: పటవలలో రీసర్వేను ప్రారంభిస్తున్న ఎంపీపీ సునీత

సామర్లకోట, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): భూ యజమానులకు తమ భూములపై శాశ్వత హక్కు కల్పించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సామర్లకోట తహశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. సామర్లకోట మండలం కాపవరం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రెవెన్యూ సదస్సు డిప్యూటీ తహశీల్దార్ వై.శ్రీనివాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడు తూ పట్టాదారు పాసు పుస్తకంలో పేర్లు తప్పుల నమోదులు, వాస్తవంగా నమోదుకన్నా తక్కువ విస్తీర్ణం నమోదులు, భూసర్వే తదితర సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయన్నారు. అనంతరం గ్రామంలో పలు భూసమస్యల మ్యుటేషన్లు, ఎఫ్ లైన్ సర్వేలకు చెంది 8 అర్జీలను స్వీకరించారు. ఈ సదస్సులలో కార్యాలయ సూపరింటెండెంట్ కె.పద్మజ, సర్పంచ్ కుంచం మాధవరావు, టీడీపీ నాయకులు రాయవరపు సూరిబాబు, చోడిశెట్టి అప్పన్నదొర, వీఆర్వోలు నాగేశ్వరరావు, సంజీవరావు, ముసలయ్య, మోర్త అప్పారావు, సర్వేయరు సీతారామాచార్యులు, గ్రామ సర్వేయరు మోషేరాజు డీటీవో శ్రీహరి తదితర రైతులు పాల్గొన్నారు.

భూ రీసర్వేను సమగ్రంగా నిర్వహించాలి

తాళ్లరేవు, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వేడిపార్ట్‌మెంట్ అధికార్లు భూము ల రీసర్వేను సమగ్రంగా నిర్వహించాలని ఎంపీపీ రాయుడు సునీత అన్నారు. శుక్రవారం పటవల గ్రామంలో భూసర్వే కార్యక్రమాన్ని ఆమె లాంచనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పినపోతు కామేశ్వరరావు, నీటిసంఘం అధ్యక్షుడు కాశీశ్వరుడు, గ్రామకమిటీ అధ్యక్షుడు బజన సత్తిబాబు, సర్వేఅధికార్లు, నేతలు పాల్గొన్నారు. గ్రామసభల్లో రైతులు చేసుకున్న అర్జీలను రెవెన్యూ అధికార్లు పక్కాగా పరిష్కరించాలని సర్పంచ్ చిట్టూరి నాగమణి అన్నారు. శుక్రవారం నీలపల్లి గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సును తహసీల్దార్ పి.త్రినాధరావు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుచేసుకున్న ప్రతీ అర్జీకు అధికార్లు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఉపసర్పంచ్ వస్కా రెడ్డి, డీటీఎమ్. సూరిబాబు, ఆర్ఐ రామకృష్ణ, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు వ్యాఖ్యలపై న్యాయవాదుల నిరసనలు

కలెక్టరేట్(కాకినాడ), డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పార్లమెంటులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాకినాడలో న్యాయవాదులు నిరసన తెలిపారు. అమిషా తన పదవికి రాజీనామా చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు పృథ్వీరాజ్, ప్రసన్న కుమార్, రమణ, శ్రీహరి, రాజబాబు పాల్గొన్నారు.

కేంద్ర హోంమంత్రిని బర్తరఫ్ చేయాలి

తాళ్లరేవు, (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్‌ను అవమానించిన కేంద్రహోంమంత్రి అమిత్‌షాను కేంద్ర మంత్రిమండలి నుంచి బర్తరఫ్ చేయాలని తాళ్లరేవు మండల బీఎస్‌ఐ సొసైటీ అధ్యక్షుడు పినిపే నాగేంద్రరావు, ఉపాధ్యక్షుడు కూరాటి రామారావులు శుక్రవారం డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ భారతదేశం అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా పాలనసాగుతున్న అటు వంటి మహనీయుని సభలో అవమానకరంగా మాట్లాడటం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కుల అహంకారం బయటపడిందన్నారు. ఆయనను వెంటనే కేంద్ర మంత్రి మండలి నుంచి తప్పించాలని కోరారు.



కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై చర్యలేవి?

ఎన్నికల అధికారిని కలిసిన ప్రజాప్రతినిధులు

గొల్లప్రోలురూరల్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల సమస్య కారణంగా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలోని కోదండరాముని చెరువు నీటి సంఘం ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారని, అందుకు బాధ్యులపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని గ్రామ సర్పంచ్ కట్టా బుల్లేశ్వరరావు, ఉపసర్పంచ్ దాసం వెంకటేష్, గారపాటి బుజ్జి తదితరులు ప్రశ్నించారు. బాధ్యులపై చర్యలు తీసుకొనేవరకూ నిలిపివేయాలని డిమాండ్‌చేస్తూ ఎన్నికల అధికారి, కాకినాడ కార్పొరేషన్ డీఈఈ లక్ష్మణరావుకు గు రువారం వినతిపత్రం అందజేశారు. ఎన్నికలు తమకు అనుకూలంగాలేవని అధికారపార్టీ నేత లు శాంతిభద్రతల పేరుతో వాయిదా వేయించారని విమర్శించారు.శనివారం ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించారని, శాంతిభద్రతలకు విఘా తం కలిగించిన వారిపైచర్యలుతీసుకోవాలని, లేకుంటేకోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.

ఆరోగ్య సంరక్షణకు వైద్య పరీక్షలు తప్పనిసరి

సర్పవరంజంక్షన్, డిసెంబరు 20 (ఆంధ్ర జ్యోతి) : నిరుపేదల ఆరోగ్య సంరక్షణకు ముందస్తు స్ర్కీనింగ్ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా అన్నారు. శుక్రవారం రమణయ్యపేట కొత్త గైగోలుపాడు కమ్యూనిటీ హాలులో పెంకే శ్రీనివాస బాబా ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 200 మంది మహిళలు, పురుషులకు మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు, ట్రినిటీ, దృష్టి, హాసిని డెంటల్ ఆసుపత్రి వైద్యులు పలు రకాల వైద్య పరీక్షలు, రొమ్ము, గర్భాశయ, దంత, కంటి, గైనకాలజీ, సాధారణ స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాలిక రమణ, రాజేష్, గుబ్బల రాజేష్, పలివెల త్రిమూర్తులు, ఎం.బాబూరావు, పెంకే సత్యనారాయణ, సీలం సత్యనారాయణ, కె.వినాయక్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండోలో బంగారు పతకాలు

కాకినాడ రూరల్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): న్యూఢిల్లీలో 18న జరిగిన 21వ అఖిలభారత తైక్వాండో అసోసియేషన్ జాతీయస్థాయి పోటీలలో కాకినాడ శ్రీచైతన్య ఐపీఎల్ క్యాంపస్‌కు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె.జ్యోతి ఏపీ తరపున ఆడి రెండు బంగారు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ వినోద్ తెలిపారు. తైక్వాండోలో రాజస్థాన్‌పై గెలిచి మొదటి పతకాన్ని, ఢిల్లీపై గెలుపొంది రెండో పతకాన్ని సాధించిందన్నారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరచి పతకాలు సాధించిన జ్యోతిని శ్రీచైతన్య ఏజీఎం హరిప్రసాద్, కాకినాడ జోనల్ డీన్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్స్ మోహన్‌కుమార్, వినోద్, ఏవో నాగేశ్వరరావు అభినందించారు.



రజత, స్వర్ణ ధనుర్బాణాలను దర్శించుకున్న చాగంటి



కాకినాడ సిటీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రాముడికి సమర్పించనున్న రజత, స్వర్ణ ధనుర్భాణాలను రాష్ట్ర విద్యార్థుల నైతిక విలువల ప్రభుత్వ సలహాదారు, ఆధ్యాత్మిక ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు దర్శిం చుకున్నారు. అయోధ్య నివాసి, రామభక్త చల్లా శ్రీనివాసశాస్త్రి శుక్రవారం గోశాలకు తీసుకువచ్చిన రజిత, స్వర్ణ ధనుర్భాణాలకు చాగంటి భక్తిపూర్వకంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్య రామునికి సమర్పించనున్న రజిత, స్వర్ణ ధనుర్భానాలను దర్శించుకోవడం పూర్వ జన్మ సుకృతమన్నారు. బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పసుమర్తి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో 5 రోజులుగా జిల్లాలోని పలు ఆలయాలు, క్షేత్రాలలో ధనుర్భాణాలను సందర్శనకు ఉంచారు. సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు పరశురామ్ తదితరులున్నారు.

చికిత్స పొందుతూ బాలిక మృతి

కొత్తపల్లి, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): రమణక్కపేటకు చెందిన చింతపల్లి నైపుణ్య (16) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిందని కొత్తపల్లి ఎస్ఐ జి.వెంకటేష్ తెలిపారు. పదోతరగతి చదువు తున్న నైపుణ్యకు మార్కులు సరిగా రావడం లేదని తల్లి మందలించడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడం విధితమే. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

వినియోగదారుల భద్రత, హక్కులపై విద్యార్థులకు అవగాహన

ఏలేశ్వరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ ప్రయాగ మూర్తి నేతృత్వంలో శుక్రవారం వినియోగదారుల భద్రత, హక్కులపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ సమాచార హక్కు, వస్తు విక్రయాలు తదితర అంశాలపై సూచనలు, సలహాలు అందించారు. బంగార్రాజు, సురేష్, శివప్రసాద్, మదీనా, పుష్ప, మేరీ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక



ఏరియా ఆసుపత్రిలో వైద్యాధికారులతో మాట్లాడుతున్న కమిషనరు కరుణ

ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు కాకుండా చర్యలు చేపట్టాలి

రాష్ట్ర హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనరు కరుణ

రంపచోడవరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు కాకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనరు కరుణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె ఐటీడీఏ కార్యాలయంలో ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిసార్టులు, హోటళ్లు, ఏజెన్సీలో జరిగే వారపు సంతల్లో తనిఖీలు నిర్వహించాలన్నారు. పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాల్లో ఫుడ్ సెక్యూరిటీ మెథడ్స్‌పై అవగాహన కల్పించాలన్నారు. ప్రతినెలా జిల్లాల వారీగా ఫుడ్ శాంపిల్స్ తీసుకుని నివేదికలు సమర్పించాలన్నారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు కాకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం కమిషనరు ఏరియా ఆసుపత్రి, వాడపల్లి, మారేడుమిల్లి పీహెచ్‌సీలను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీల్లో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏరియా ఆసుపత్రిలో వార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో బ్లడ్ కొరత ఉందని వైద్యులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా రెడ్‌క్రాస్ అనుసంధానంతో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తల్లీబిడ్డ నూతన భవనం, 30 పడకల భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలన్నారు. ఆసుపత్రిలోకి వచ్చే పేషెంట్లు, ప్రసవాలు, ఇతర వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.

పర్యటనలో ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, డీఎంహెచ్‌వో జమాల్ బాషా, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గణపతి, ఫుడ్ సేఫ్టీ అధికారులు బి.వేణుగోపాల్, జీఎంబీ నందజీ, గ్రేస్ అమ్మశ్రీ, ఎన్.పూర్ణచంద్రరావు, సుబ్బారావు పాల్గొన్నారు.





రిజర్వాయర్ వద్ద పిచ్చిమొక్కలను తొలగిస్తున్న ఐటీడీఏ పీవో అపూర్వ భరత్, పోలవరం డిప్యూటీ కలెక్టర్ అంబేడ్కర్... డస్ట్ బిన్లు అందజేస్తున్న పీవో

పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతా చర్యలు

మోతుగూడెం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఫర్ డే కార్యక్రమంలో భాగంగా మోతుగూడెం పరిధిలోని ఫోర్‌బై రిజర్వాయర్ వద్ద పర్యాటకులు తినిపడేసిన ప్లాస్టిక్ విద్యార్థులు, పేరుకుపోయిన చెత్తాచెదారాలను శుక్రవారం ఐటీడీఏ పీవో అపూర్వభరత్, పోలవరం డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, ఏపీ జెన్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్, లక్కవరం రేంజర్ నానాజీ, సర్పంచ్ ఆకేటి సీత తొలగింపజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ రిజర్వాయర్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, పర్యాటకులు తినిపడేసిన వ్యర్థాలను, ప్లాస్టిక్, చెత్తాచెదారం వేయడానికి ప్రత్యేకంగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని మోతుగూడెం పంచాయతీ కార్యదర్శి జి.మోహన్‌కి సూచించారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించడానికి మోతుగూడెం మార్కెట్ సెంటర్లో డస్ట్‌బిన్లు పంపిణీ చేశారు. రోడ్లపై చెత్త పడేస్తే శిక్ష తప్పదని కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుస్ ఏఈ బుజ్జిబాబు, ఏపీ జెన్‌కో సివిల్ కాంట్రాక్టర్లు, కార్మికులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అటవీ శాఖ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐటీడీఓ పీవోకి ఘన స్వాగతం

ఫోర్ బై గ్రామ మహిళలు ఐటీడీఏ పీవోకు స్వాగతం పలికారు. హారతి ఇచ్చి, బొట్లు పెట్టి, పూలు చల్లి గ్రామంలోకి స్వాగతం పలికారు. వీధి దీపాలు వేయించాలని, మంచినీటి సమస్యను పరిష్కరించాలని, రోడ్లు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. దీనికి పీవో స్పందించి అధికారులతో మాట్లాడి త్వరలో పరిష్కరిస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శి జి.మోహన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ బుజ్జిబాబు, లక్కవరం రేంజర్ నానాజీని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

అడ్డతీగల, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అడ్డతీగల ఐసీడీఎస్ పరిధిలోని అడ్డతీగల, వై. రామవరం మండలాలకు సంబంధించి 16 హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు సీడీపీవో వై.సుధ తెలిపారు. అడ్డతీగల మండలంలోని వెంకటనగరం, చిక్కవుగడ్డ, మాకవరం, రేగడివీధి, పెనికలపాడు, తియ్యమామిడి, రోళ్లగడ్డ, వై.రామవరం మండలంలోని పసరుగిన్నె, సింహాద్రిపాలెం, సింగవరం, మునగల పూడి, కోకితగొంది, బొడ్డపల్లి, కొమరవరం, గొరమంద, పైడిపుట్ట గ్రామాల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోపు తమ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై 1.7.2024 నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలులోపున్న గిరిజన తెగలు వారు మాత్రమే అర్హులు. దరఖాస్తుతో పాటు నివాసం, కుల ధ్రువీకరణ పత్రాలు, గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన ఆధార్, రేషన్ కార్డుల నకళ్లను జత చేయాలన్నారు. వాటితో పాటు పాస్‌పోర్ట్ ఫొటో, ఐదు రూపాయల ఎన్వలప్ కవర్ అందించాలన్నారు. మరిన్ని వివరాల కోసం తమ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు శిక్షణ తరగతులు

ప్రత్తిపాడు, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ చేసే అంశంపై ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు శిక్షణను ఎంపీపీ గోళ్ళ కాంతిసుధాకర్ శుక్రవారం ప్రారంభించారు. ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్, ఈవోపీఆర్డీ కాశీవిశ్వనాథ్ సమర్థమైన అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడంలో పాటించాల్సిన నిబంధనలను వివరించారు. ఏపీఎం వెంకట్ పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

'శ్రీప్రకాష్'లో ఇన్ఫినిటమ్ సెమినార్



క్విజ్ పోటీలో విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న దృశ్యం

తుని రూరల్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): శ్రీప్రకాష్ అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాలలో ఇన్ఫినిటమ్ సెమినార్ శుక్రవారం పాయకరావుపేట క్యాంపస్‌లో జరిగింది. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సెమినార్‌కు అతిథిగా హాజరైన చెన్నై మ్యాథమెటికల్ ఇనిస్టిట్యూట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మద్దాల సుందరి గణితం అప్లికేషన్స్‌ను, ఆస్ట్రోఫిజిక్స్, ఓరిగామిలోకి ఎలా ఉపయోగ మైందో తెలిపారు. మనం పేపర్ మడత పెట్టే విధానం (ఓరిగామి)లాగే సోలార్ ప్యానెల్స్‌ని వివిధ ఆకారాల్లో మడతపెట్టి అంతరిక్షంలోకి పంపించే ఆకృతులను తయారు చేస్తున్నారని వివరించారు. పరిశోధనా సంఘం ఎయిమర్ అధ్యక్షుడు, గణిత శాస్త్ర సృజనాత్మకత సంఘం ఇంటర్నేషనల్ మెంబర్ ప్రొఫెసర్ ఎస్ఆర్ సంతానం, నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శివయ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రొఫెసర్ డాక్టర్ సంతానం మాట్లాడుతూ గణితం మన దైనందిన జీవితంలో ఒక భాగమని, చిన్న వయసు నుంచే లెక్కల్లో ప్రతిభ ఆధారంగా మన అంచనా వేయడం అలవాటే అన్నారు. ప్రొఫెసర్ శివయ్య మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధన చేస్తే ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ.6వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, జ్ఞాపికలు అందజేశారు. స్పేసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రామకృష్ణారెడ్డి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పెనుగొండ సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హోమ పూర్ణాహుతి గావిస్తున్న పండితులు

వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం

అన్నవరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రత్నగిరి క్షేత్ర రక్షకిగా పూజలందుకుంటున్న వనదుర్గ ఆలయంలో శుక్రవారం చండీ హోమం ఘనంగా జరిగింది. ఉదయం 9 గంటలకు పండితులు గణపతి పూజ, పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి చండీ, సప్తసతి పారాయణలు, మూలమంత్ర జపాలు పఠించారు. 11 గంటలకు పవిత్ర హోమ గుండంలో సుగంధ ద్రవ్యాలు అర్పించి పూర్ణాహుతి గావించారు. చతుర్వేద పండితుల వేదాశీర్వచనాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



క్రిస్మస్ వేడుక

ప్రత్తిపాడు, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే క్రిస్మస్ పండుగ లక్ష్యమని ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఆసుపత్రి వద్ద కేక్ కట్ చేశారు. సిబ్బందికి మ్యూజికల్ చైర్స్ నిర్వహించి బహుమతులు అందజేశారు.





అన్నవరంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దళిత నాయకులు, ఏలేశ్వరంలో సీపీఐ (ఎంఎల్) వినోద్‌మిశ్రా వర్గం నిరసన

'అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి'

అన్నవరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు స్థానిక రావిచెట్టు వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. అమిత్‌షా బహిరంగ క్షమాపణ చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలని సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్‌రాజా డిమాండ్ చేశారు. మరో కార్యక్రమంలో తుని, ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు నిరసన తెలిపి శాంతి ర్యాలీ నిర్వహించారు. దళిత నాయకులు రాజాల చిట్టిబాబు, తాటిపాక కృష్ణ, బోడపాటి సోమరాజు, సరమర్ల మధుబాబు, తాడి శ్రీను, దిలీప్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా సీపీఐ (ఎంఎల్) వినోద్‌మిశ్రా పార్టీ నేతృత్వంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద గండేటి నాగమణి, గుమ్మడి పాదాలమ్మ, మసిరపు రాజారావు, గోనాపు సాయి తదితరులు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తలిపారు. అమిత్‌షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

రంపచోడవరం (ఆంధ్రజ్యోతి): డాక్టర్ అంబేడ్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు జాతిని అవమానించేలా ఉన్నాయని ఏఐకేఎంఎస్ ఉమ్మడి గోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు ఐవీ రమణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మార్క్స్ ఏంగిల్స్ భవనంలో పీడీఎస్‌యూ, పీవైఎల్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రమణ మాట్లాడుతూ అమెరికా అధ్యక్ష తరహా పాలన కోసం రాజ్యాంగ సవరణ చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి పదవికి అమిత్ షా రాజీనామా చేసి జాతికి పార్లమెంట్ సాక్షిగా భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఏఐకేఎంఎస్, పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు పి.ధర్మారెడ్డి, ఎం.ప్రసాద్‌దొర, ఐ.కిరణ్‌కుమార్‌రెడ్డి, డి.నాగరాజు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

స్టడీ మెటీరియల్ పంపిణీ

రౌతులపూడి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): యూటీఎఫ్ రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను బలరామపురం హైస్కూలు విద్యార్థులకు ఎస్ఎంసీ చైర్మన్ యగదాసు అర్జునరావు (హరిబాబు) శుక్రవారం పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సమకూరుస్తున్న బలరామపురం చారిటబుల్ ట్రస్టును ఆయన అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పైల సీత, ఎంపీటీసీ సోమరౌతు రవి, మాజీ సర్పంచ్ పైల పైడిరాజు, కోరుప్రోలు సత్తిబాబు, పైల నాయుడు, నీటి సంఘం అధ్యక్షుడు యగదాసు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీధర్

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: డీటీసీ శ్రీధర్

శంఖవరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని కాకినాడ జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీధర్ కోరారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కత్తిపూడిలోని సీతారామా కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపకూడదన్నారు. రోడ్డుపై ప్రమాదం జరిగిన వ్యక్తిని మానవతా దృక్పథంతో ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. అలా చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం రూ.5వేలు బహుమతి అందిస్తుందని తెలిపారు. అనంతరం శ్రీధర్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. వైద్యులు పద్మ, ఎంవీఐలు శ్రీనివాస్, సాయిబాబు, ప్రిన్సిపాల్ సీహెచ్ వీరబాబు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మొగలి అక్కారావు పాల్గొన్నారు.



చెరువులోకి దూసుకెళ్లిన లారీ

రౌతులపూడి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రౌతులపూడి-గిడజాం రహదారిలో ఇటుక బట్టీల సమీపంలో విద్యుత్ స్తంభాన్ని క్వారీ లారీ ఢీకొట్టింది. విద్యుత్ స్తంభం విరిగి రోడ్డుపై పడగా లారీ పక్కనే ఉన్న చెరువులోకి దూసుకుపోయింది. డ్రైవర్ నిద్రమత్తులో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టినట్టు స్థానికులు తెలిపారు. వారు విద్యుత్ శాఖాధికారులకు సమాచారం ఇవ్వడంతో తక్షణం స్పందించి విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. రహదారిపై స్తంభాన్ని తొలగించడానికి సమయం పట్టడంతో ట్రాఫిక్ నిలిచిపోయి వాహనచోదకులు ఇబ్బందిపడ్డారు.



కొండబాబును సత్కరిస్తున్న పిఠాపురం మండల ఆర్యవైశ్య నాయకులు

ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌కు సత్కారం

జగ్గంపేట, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)ను వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వెలగ వెంకటనగేష్, పిఠాపురం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి నాగేంద్రకుమార్, వాసవీకన్యకాపరమేశ్వరి భక్త సమాజం కార్యదర్శి కంచర్ల నగేష్ శుక్రవారం సత్కరించారు. కార్యక్రమంలో బోడ సతీష్, పిఠాపురం ఆర్యవైశ్య సంఘం చైర్మన్ ములుకురి వెంకటరాజుగుప్తా, చేబ్రోలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త జగన్మోహన్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు చక్క వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

'మా బిడ్డకు నిర్లక్ష్యంగా వైద్యం చేశారు'

ప్రత్తిపాడు, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తమ బిడ్డకు నిర్లక్ష్యంగా వైద్యం చేయడంతో చేయి వాపు వచ్చి తీవ్ర ఇబ్బందిపడుతోందని ఓ కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. ధర్మవరానికి చెందిన గోపి, అన్నపూర్ణ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఏడాదిన్నర వయసు గల తమ మనుమడు శివ తరుచూ మూర్ఛవ్యాధితో అస్వస్థతకు గురవుతున్నాడన్నారు. చిన్నారిని ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా సెల్‌ఫోన్ వీడియో కాల్‌తో డాక్టర్ల సూచనలతో వైద్యం చేయగా చేయి వాపు వచ్చిందన్నారు. ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య దృష్టికి 'ఆంధ్రజ్యోతి' తీసుకెళ్లగా బాలుడికి తమ సిబ్బంది సక్రమంగా వైద్య సేవలు అందించారని, మధ్యలో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారన్నారు.



అప్పలకొండను అభినందిస్తున్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల

'కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం'

తుని రూరల్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కష్టపడి పనిచేసే వారికి టీడీపీలో సుముచిత స్థానం ఉంటుందని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన తెలుగు యువత కార్యకర్త సారిపల్లి అప్పలకొండను తేటగుంటలోని పార్టీ కార్యాలయంలో యనమల అభినందించారు. కార్యక్రమంలో యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతమనీడి నాగ సోమరాజు (అబ్బాయి), ఇనుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ అనుబంధ సంఘాల నూతన కార్యవర్గాలివే...



ఏలేశ్వరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విశ్వహిందూపరిషత్ అనుబంధ సంఘాల నూతన కార్యవర్గాల ఎంపిక శుక్రవారం శ్రీసత్యనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగింది. మాతృశక్తి కమిటీ అధ్యక్షురాలిగా గిరిజకుమారి, కార్యదర్శిగా సౌజన్య, కోశాధికారిగా సూర్యకుమారి, కార్యనిర్వాహకాధికారిగా పాటోలు దేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దుర్గావాహిని సంఘం అధ్యక్షురాలిగా రేవతి, కార్యదర్శులుగా వరలక్ష్మి, హైమావతి, కోశాధికారిగా కామాక్షి, సహాయ కార్యదర్శులుగా బంగారం, సత్యవతి, గౌరవ అధ్యక్షులుగా శారద, లక్ష్మీకుమారిలను నియమించారు. వీరిని అలమండ దుర్గాప్రసాద్, కటకం కిరీటి, ఉడతల రమణారావు అభినందించారు.

ఇళ్ల నిర్మాణానికి కొండరెడ్లకు కష్టాలు

ఐటీడీఏ పీవో చర్యలు చేపట్టాలి: టీడీపీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి



వై.రామవరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొడ్డగండి పంచాయతీలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలు కట్టుకునేందుకు నిరుపేద కొండరెడ్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందిపడుతున్నాయని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు పల్లాల వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఆ గ్రామాన్ని సందర్శించారు. 122 గృహాలు మంజూరయ్యాయని, ఒక్కో ఇంటికి రూ.2.39లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా ప్రారంభం కాలేదన్నారు. ఘాట్ రోడ్లలో మెటీరియల్, ఇసుక, ఇటుక రవాణా చేయడం కష్టంగా ఉందన్నారు. ఈ పంచాయతీకి ప్రత్యేకంగా హౌసింగ్ ఇంజనీర్‌ను నియమించాలని, రంపచోడవరం ఐటీడీఏ పీవో గ్రామాన్ని దత్తత తీసుకుని ఇళ్లు కట్టించి ఇచ్చేలా చర్యలు చేపట్టాలని రమణారెడ్డి కోరారు.

బాలల చట్టాలపై అవగాహన

తుని రూరల్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): బాలల అక్రమ రవాణా, వేధింపులు, బాల్య వివాహాలపై విజయవాడ రైల్వే స్టేషన్ ఆదేశాలతో కాకినాడ లైన్ ఇన్‌స్పెక్టర్ టి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ సిబ్బంది, ప్రయాణికులతో పాటు ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు బాలలపై జరుగుతున్న వేధింపులకు కారణాలను వివరించారు. బాలలను భిక్షాటనలోకి దించడం చట్టరీత్యా నేరమన్నారు. బాలలు అక్రమ రవాణాకు గురవుతున్నట్టు గమనిస్తే చైల్డ్ రక్షణ నెంబరు 1098కు కానీ, రైల్వే పోలీసులకు కానీ సమాచారం ఇవ్వాలన్నారు.